03&04/2013 మార్చి & ఏప్రియల్ - 2013

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము
(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-08 |
| 3. మౌనము | 9-11 |
| 4. ఫస్ట్ ఆరిజన్ | 12-23 |
| 5. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ | 24-29 |
| 6. మిత్ర వాక్యములు | 30-31 |
| 7. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 32-38 |
| 8. మనయోగము- పారిభాషక పద వివరణ -ఫోర్స్ . . | 39-43 |
| 9. పరి ప్రశ్న -డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషములు | 44-48 |
| 10. గ్రంధ పరిచయం | 49-51 |
| 11. దామరాజు సత్యవతి గారికి స్మృత్యంజలి | 52 |
| 12. సత్య యోగంలో సత్యవతి | 53-55 |
| 13.ఒంగోలు సాధక మిత్రుల విన్నపము | 56-58 |
| 14. సంతాపం | 59 |
| 15. ప్రత్యేక సాధన దినములు | 60 |


## భృక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

| | |
|---|---|
| 2013వ సం॥నకు సభ్యత్వ రుసుము | - రూ.150/- |
| జీవిత సభ్యత్వ రుసుము | - రూ.1500/- |

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు
SBH A/C No:62203042790, J.Narayana Murthy
IFSC code No: SBHY0020815
లో జమచేసి మాకు వారి అడ్రసుతెలియ చేయవలసినది.

ఎడిటర్
జె.నారాయణమూర్తి

అడ్రస్ :
**J. Narayana Murthy**, Cell: 98495 22671,
12-118, Janapadu Road, Piduguralla - 522 413,
Guntur Dist., A.P.

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. ఇ-మైల్ అడ్రసు ఉన్నవారు వారి మైల్ అడ్రసును తెలిపిన వారికి మైల్ ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

. . . . గతసంచిక తరువాయి

మెరిడియన్ అనగా ఉత్కృష్ట దశ ; ఒక క్షణకాలపు మధ్యపగలు లేక క్షణకాలపు మధ్య రాత్రి (పగలు 12 గంటలకు, రాత్రి 12 గంటలకు ; గమనించే వానియొక్క ఉత్తర దక్షిణ దిశలగుండా పోవు ఊహ జనిత రేఖ యొక్క లోకాలోక శీర్ష భాగము ; శరీరముగుండా ప్రవహించు అనేక ప్రాణప్రవాహ మార్గములలో ఉత్కృష్ట మార్గ శీర్షభాగము (మహాపరనిర్వాణమునుండి స్థూలము వరకు ప్రవహించు ప్రాణప్రవాహమార్గము). పైన చెప్పినవన్నియును మెరిడియన్ స్థానములు.

మనము ఒక రూపమును మెమోరాండమ్ అంటాము. మెమోరాండమ్ అనగా 360 డిగ్రీలు గల రూపము. ఈ రూపమును చూపుటకు ఒక రాశీ చక్రమును ఒక సూచికగా నిర్ణయించారు. 360 డిగ్రీలు అనగా ఒక బిందువు చుట్టూ గానీ ఒక వస్తువు చుట్టూ గాని ఉన్న స్థితి యొక్క నిర్మాణపు మెట్లను (క్రమమును) చూపు రేఖా సూచిక. ఇది ఒక సమీకరణ పరిమాణము. ఇది రూప రహిత స్థితి నుండి రూప స్థితికి దిగి వచ్చి రూపమును నిర్మాణము చేసుకొను విధానపు సూచిక క్రమము. ఈ రేఖా చిత్రములోని కేంద్రబిందువునే శీర్ష భాగము అంటాము. ఒక తలములో ఈ రేఖా చిత్రము రెండు డైమెన్షన్ లు గల చిత్రము గాక మూడు డైమెన్షన్ల ఆకృతి అయిన దాని కేంద్రమునకు దాని పైలెవెల్ నుండి నాలుగవ డైమెన్షన్ లో (మన గమనికకు అందని విధముగ - ఆవిరి నీరయినట్లుగ) ప్రాణ ప్రవాహము అందుతుంది. పై లెవెల్ లోనుండి వచ్చు ప్రాణ ప్రవాహ మూలమును ఈ క్రింది లెవెల్ యొక్క ప్రాణ ప్రవాహ శీర్ష భాగము అంటాము.

స్థూల ఆకారపు సూక్ష్మ కేంద్ర బిందువు (గ్రావిటేషనల్ సెంటర్ ) ను ఉబ్బు నట్లు చేసిన సూక్ష్మ(యాస్ట్రల్) లెవెల్ వచ్చును. దాని కేంద్ర బిందువును ఉబ్బునట్లు చేసిన మానసిక లెవెల్ యొక్క రాశీచక్రము వచ్చును. దాని కేద్ర బిందును



సూక్ష్మీకరించి (భిన్నభాగములగు) నట్లు చేసిన బుద్ధిక్ లెవెల్ రాశీచక్రము వచ్చును. ఈ విధముగా మహాపరనిర్వాణ కేంద్ర బిందువు, ఆ తరువాత దాని అంతరముగ నున్న అనేక అస్థిత్వముల కేంద్ర బిందువులు వచ్చును. అనగా ఈ ప్రతి కేంద్ర బిందువు, స్థూల దేహమునకు ఉత్తర దక్షిణ ధృవముల గుండా పోవు లోకాలోక ఊహాజనిత ఊర్ధ్వ శీర్షభాగములే. అనగా ఆదిలోని ఒక లిమిట్ కండెన్స్ అయితే దాని మధ్య భాగమున అది ఒక బిందు ప్రమాణముగ ఘనీభవిస్తూ ఆ లెవెల్ లో ఒక ద్రవ్యరాశిగా ఏర్పడి ఆకారము అగును. అనగా ప్రతి అతి తక్కువ ప్రమాణపు ఘనీభవ స్థితుల సమీకరణములే ఒక లిమిట్ అగును. దానినే మనము 360 డిగ్రీల ఆకారము అంటాము. అనగా ఒక లిమిట్ లోని ప్రతి అణువును సూక్ష్మముగ విభజించిన దాని పై లెవెల్ లోని అణు సముదాయముగ ఉండి ఉంటుంది. ఈ విధముగ ప్రాణ ప్రవాహము పై లెవెల్ నుండి క్రింది లెవెల్ కు ప్రవహించుచూ ఘనీభవించు మార్గమును మెరిడియన్ మార్గము అంటాము.

మెరిడియన్ మార్గము గుండా లెవెల్ తరువాత లెవెల్‌కు వచ్చు ప్రాణ ధార ఫోర్సు క్రమముగ తగ్గుచూ క్రిందికి వచ్చును.

ఒక రాశీ చక్రము (లేకరూపము) 360 డిగ్రీలు కలిగి ఉంటుంది. దానిని రేఖా చిత్రముగ ఒక స్క్వేర్ గా చూపించుట సాంకేతికత్వపు సాంప్రదాయక విధానము.

ఇందులో ప్రతి 30 డిగ్రీలను ఒక రాశిగా నిర్ణయించినారు. అనగా 30 డిగ్రీలలో గల ఆవరణను ఎంత దూరము పొడిగించిననూ ఆందులో గల ఫోర్సుల గుంపును ఒక ప్రత్యేక గుంపుగా గుర్తించి దానికి దాని ఆకృతిని బట్టి ఒక ప్రత్యేక నామమును ఇచ్చిరి. ఆ విధముగ ఒక బిందువు లేక రూపము చుట్టూ ఉన్న ఆవరణను 12 భాగములు చేసిరి. ఈ 12 భాగములలోని ఫోర్సులు కేంద్రము వద్ద గల రూపము మీద పని చేయును. అనగా ఈ ఫోర్సుల గుండా ప్రవహించు



రూపము యొక్క రాశిచక్రం

ప్రాణము ఆ కేద్రము ద్వారా ఆ తలములోని అన్ని అణువులకు అందును. ఈ ప్రాణము రూప హద్దులను ఏర్పరచి ఆ రూపమునకు ప్రాణమును అందించుచునే ఉండును. ఈ ప్రాణమును అందించు విధానములో ఈ రాశులలోని ఫోర్సులు రాశులుగా తీరి ఉండుటయే గాక ఆ యా రాశులలోనికి వచ్చు గ్రహములు కూడా తమ ఫోర్సుల ద్వారా ఈ రాశుల ప్రాణ ప్రవాహ లక్షణములకనుగుణంగా తమ వంతు ప్రాణమును అందించును. అదే విధముగ ఈ రాశుల ఆవరణ లోనికి వచ్చు నక్షత్రముల ఫోర్సులు కూడా పైవిధముగ పని చేయును. అనగా రాశులలోని ఫోర్సులు ప్రధానముగ రూపము మీద పని చేయును. అందువలననే ప్రతి రూపమునకు రాశీ చక్రము ముఖ్యమైనది. ప్రతి రూపా లెవెల్ లో ఫోర్సుల రాశీ చక్రము ఉండును.

ఒక రూప స్థితికి ప్రాణమును పై లెవెల్ నుండి క్రింది లెవెల్‌కు ఘనీభవింపజేయు ప్రక్రియలో మొదటి ముఖ్యభాగము 0 డిగ్రీతో మొదలవుతుంది. ఆ స్థానము మేషముతో మొదలు. అనగా సృష్టి కార్యక్రమము మేషముతో మొదలగును. మరల సృష్టి 360 వ డిగ్రీతో అంత మగును. సూర్యమానం ప్రకారం మేష సంక్రమణముతోనే నూతన సంవత్సరము మొదలవుతుంది.

ప్రతి రూపమునకు ఒక మొదలు ఒక అంతము ఉన్నది. అది రూపము మొదలయిన స్థాయి నుండి స్థూలము వరకు ప్రతి ఘనీభవ స్థాయిలో రాశీ చక్ర నిర్మాణ సూత్రముల కనుగుణంగా ఆ రూపము మలచబడుతుంది. ఈ రూపమునకు కాల ప్రమాణమును మొత్తమును 360 డిగ్రీలుగా మలచబడుతుంది. రూపమునకు అంతము (అంతర్ధానమము) ఉన్నది, కానీ ఆ రూపమును నడిపేది దానిలో రహస్యముగా, గోచరము కాని విధముగ ఉండి ఆ రూపమును నడిపిస్తుంది. అది రూపమును నడిపించుట మాని తనలోనికి కుంచించుకుంటుంది. అప్పుడు అది ఆ రూప కేంద్రములో ఉండదు. ఆ పై స్థాయిలో ఉండును. ఈ విధంగా నడిపించే స్థాయిలనే మెరిడియన్ అంటాము.

మాస్టరుగారు ఇచ్చిన మెరిడియన్ రెగ్యులేషన్-ఈ విధముగ ప్రతి ఆవరణ లోతులలో గల పరిధుల లోని ఆవరణలను రెగ్యులేట్ చేస్తే దాని కేంద్రములోని



స్థితి ఎడ్జస్ట్ అవుతుంది. మరల ఆకేంద్రమును పరిశీలించి చూచిన అది కూడా ఒక పరిధితో కూడిన అవస్థగా గుర్తించగలము. ఈ విధముగ మెరిడియన్ రెగ్యులేషన్, మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్ లు చాల జరుగవలసి ఉన్నది.

ఒక మానవునిలో మెరిడియన్ స్థానము అతని శిరస్సు శీర్షభాగము. మానవుడు విశ్వములో తన పరిణామమును పొందుచున్నాడు. ఈ విశ్వములో అనేక అగ్ని లెవెల్స్ ఉన్నవి. అగ్ని లెవెల్స్‌లో(విశ్వములో) మానవునికి అతి సమీప మెరిడియన్ స్థానము సూర్య స్థానము. అగ్ని లెవెల్స్ లో గల అన్ని మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్స్ ను మనము సూర్యుని గుండానే పొందవలసి ఉన్నది. అందు వలన ఇండివిడ్యువల్ మెరిడియన్ ను, విశ్వ మెరిడియన్ ను ఒక వర్టికల్ లైన్ లోనికి తేవలయునన్న సూర్యుని భ్రమణ ఇరుసు(ప్రాణ ప్రవాహ మార్గము లేక ,(column) సాధకుని వెర్టెబ్రా సమాంతరముగ నుండవలయును. ఇట్టి పరిస్థితి ప్రతి రోజూ పగలు 12 గంటలకు, రాత్రి 12 గంటలకు ఏర్పడును.

మనము పైన చెప్పిన విషయములను ఇంకొంచము విపులముగ అవగాహన చేసుకొనుటకు ప్రయత్నము చేయవలసి ఉన్నది.

ప్రతి అస్థిత్వమునకు చలనము, చలన మూలము కలదు. ఈ చలన మూలములు రెండు రకములు. అవి

1. కేంద్రమున కదలిక లేని (చైతన్య రహిత) శూన్యము ఉండి దానిని పరివేష్టించి అబేధ్య చైతన్య స్థితి గల అనంత పరబ్రహ్మము ఆవరణ గాగల అనేక ఆవరణలు పరబ్రహ్మమునందు నాశరహిత చలనముకొరకు వేచి ఉన్నవి. వీటిని nucleoles అనిరి. nucleoles=nucleo less space. ఇవి 'నిల్' కూడా లేని అవస్థలు.

నాశ రహిత శాశ్వత సత్య పదార్థ ఆవరణల అత్యున్నత స్థితి గలదే సత్య లోకము. అదియే బ్రహ్మపురి. ఈ బ్రహ్మ పురి యందు nucleoles యొక్క ఉచ్ఛ్వాస నిశ్వాసల సామూహిక శక్తి అవస్థ నుండి ఉద్భవించినదియే పరమాత్మలెవెల్. దానినుండి అంతరాత్మ, ప్రవేశాత్మ, జీవాత్మ ఏర్పడినవి. ఇవి అన్నియు nucleoles యొక్క అంశలు.

అంశ (monad) అనగా తన నుండి వెలువడిన తన లాంటి వేరొక అస్థిత్వము. అది తన సరియగు ప్రమాణ పరిమాణములలో గానీ, తన కన్న తక్కువ ప్రమాణ పరిమాణములలో గానీ ఉండవచ్చును. సరి ప్రమాణము అదే లెవెల్ లోను తక్కువ ప్రమాణము తన క్రింది లెవెల్ లోను ఉండును.

ఇట్టి వాటినుండి బయలు దేరిన అంశలు క్రమముగ ఘనీభవించి సామూహికముగ పరమాత్మ, ఆంతరాత్మ, జీవాత్మ కాంతులుగ, స్థూల జగత్తున ధృవ తారలుగ, ఋషి కేంద్రములుగ, నక్షత్రములుగ, గ్రహములుగ, జీవరాశిగ ఎప్పుడూ ఘనీభవించుచు, సూక్ష్మీకరింప బడుచూ ఉండి ఉద్ధరింప బడుచున్నవి. ఇవి రెండవ రకము.

2. కేంద్రమున పదార్థము కలిగి దాని చుట్టూ తిరుగుచూ కాలచక్ర క్రమమునకు లోబడి జీవించుట, గతించుట అను ప్రక్రియను అనుసరించుచు, విఘడియ, ఘడియల నుండి మన్వంతరముల వరకు ఉన్నటువంటివి. ఇవి స్థూల రూప, అరూప స్థితులు కలిగి ఉన్నవి.

ఇవి అనేకముగ విశ్వవ్యాప్తమై ఉన్నవి. ఇవి nucleos.

ఘనీభవించిన విశ్వము యొక్క కేంద్ర స్థానము ధృవతారల కేంద్రమై ఉన్నది. ఇది విశ్వము లోని అన్ని గోళముల కదలికలను సంభవింపజేయు మూల బిందువు. ప్రతి గ్రహము యొక్క భ్రమణ ఇరుసు ఈ మూలబిందువు గుండా పోవును. గ్రహ కుటుంబ మూలముయొక్క ఇరుసు కు గ్రహము యొక్క ఇరుసు కొంత వాలుగ ఉండును. ఈ ధృవతారల కేంద్రము న్యూక్లియోలెస్ అయి ఈ సృష్టికి మూలము అనగా ప్రధమ స్థానముగ నున్నది. ఈ కేంద్రముగుండానే అన్ని రాశులు, ఋషి స్థానములు, నక్షత్రములు, గ్రహముల



రూపము యొక్క రాశీచక్రం



సూక్ష్మావస్థలు తమ అస్థిత్వములను క్రమముగా లెవెల్ తరువాత లెవెల్ లలో ఏర్పరచుకొనినవి. ఇవి మేష రాశిలో వాటి వాటి కేంద్ర స్థితులు స్థూల అస్థిత్వమును పొందినవి. అనగా అవి యాస్ట్రల్ లెవెల్ లో 10వ రాశి అయిన మకరం లో యాస్ట్రల్ అస్థిత్వమును కలిగి ఉన్నవి. అనగా ఈ స్థూల సృష్టి కి మకర రాశి మెరిడియన్ స్థానముగా ఉన్నది. ఈ విధముగా ఎందుకు అయినదో యాంగిల్ వివరములో "క్విల్ హయ్యర్ యాంగిల్ క్వార్టర్స్" అను నామము యొక్క వివరములో వివరింపబడినది. మకరం రాశీ నామములో కూడా ఈ విషయం ప్రస్థావన ఉన్నది.

ప్రక్క పేజీలో చూపిన బొమ్మలో డాట్ ల లైన్లతో చూపిన కోణము హయ్యర్ లెవెల్ లోని కిరణ భాగము. అది క్రింది లెవెల్ కు కండెన్స్ అయ్యేటప్పుడు 90 డిగ్రీలు జరిగి క్రింది లెవెల్ లో ఘనీభవిస్తుంది. పైలెవెల్ లో ఆ కోణము నందు గల ద్రవ్యరాశి దాని క్రింది స్థాయిలోని 90వ కోణ స్థాయిలో ఘనీభవ ద్రవ్యరాశిగా ఏర్పడుతుంది.

ఆకాశములో మెరిడియన్ అనేది ఒక ఊహాజనిత గుండ్రని గోళావరణ. దీని మూలము స్థూల ఆకాశాంతరము. ఈ ఆకాశాంతరమున ప్రతి ఇండివిడ్యువల్ యొక్క మెరిడియన్ కలదు. మన లైన్ లో దీనిని 'క్విల్' అంటాము. ఇండివిడ్యువల్ 'జనిత్' పరమాత్మాంతరము. జనిత్ అనేది బ్రహ్మ పురి లోని అత్యున్నత nucleoles స్థానము. జనిత్ అనేది ఆధ్యాత్మిక అత్యున్నత పరలోక నిత్య నివాశ సత్య లోకము కాగా మెరిడియన్ అనేది స్థూల ప్రపంచ అత్యున్నత కేంద్ర బిందువు మొదలు సూక్ష్మ ప్రపంచ అనేక కేంద్ర అస్థిత్వముల ద్వారా అంశ దిగివచ్చు అనేక స్థితుల వరుస. జనిత్ యొక్క అంశ స్థూల ఆవరణ లోని ఇండివిడ్యువల్ గా పరిణామము చెందుచున్నది. ఆ అంశ అనేక మెరిడియన్‌ల ద్వారా జీవాణువుగ, స్థూల మెరిడియన్ ద్వారా జీవి గా భూమి మీద జన్మ తీసుకొనుచున్నది.

ప్రవేశాత్మ సూక్ష్మ రాశీ మండలములో ప్రవేశించి ఒక రాశీ చక్రమును పొంది ప్రతి రాశి లోని ప్రతి డిగ్రీ గుండా జీవాత్మను రూపస్థితిలోని ఆవరణకు నెట్టును. ప్రతి డిగ్రీ గుండా ఒక ప్రవేశాత్మఅంశ 300 జీవాత్మలను నెట్టును. ఆతరువాత ప్రవేశాత్మ తరువాతి డిగ్రీకి చేరి జీవాత్మలను నెట్టు కార్యక్రమము చేయును. ప్రవేశాత్మ ఈవిధముగ ఉండు డిగ్రీని 'క్విల్' అంటారు.

మిగతా . . . . . రాబోవు సంచికలో

# మౌనము

సాధకుడు మితభాషియై ఉండవలయును. ఉబుసుపోక సల్పెడు వృధా ప్రలాపముల వలనను, దీర్ఘ ప్రసంగముల వలనను, కార్యనిర్వహణ శక్తి చాల నష్టపడిపోవును. సర్వ విధమగు సామర్ధ్యమును పదిలపరచుకొని దానిని ఆధ్యాత్మిక శక్తిగా మార్చుకొనవలయును. ఇట్లు చేయుట ధ్యాన సాధనకు సహాయకారి. మౌనమును ఒక నిష్టగా అలవాటు చేసుకొనిన చిత్తబలము వృద్ధియై మనశ్శాంతి లభించును, అంతియేగాక సహన శక్తి చేకూరి వాగేంద్రియమును స్వాధీనమున ఉంచుకొన వీలగును. సాధకుని శక్తియంతయు పదిలపడి మాటలాడవలయుననెడి ప్రేరణను నణచి ఉంచ వీలగును. ప్రయత్నమున మౌనముగ ఉండుటను సాధన చేసి చూచుచూ, దాని ప్రయోజనమును మన ఆధ్యాత్మిక దినచర్య పుస్తకమున వ్రాసి కొనినచో దాని విలువ మనకు తెలియగలదు. ఏకాంతములోని ఆనందమును ఆస్వాదింప వీలగును. మన మనసులోని సంగతులను ఇతరులకు తెలియపరుచుటకు అభినయముల ద్వారా వ్యక్త పరచు విధానమును చేయునంత కఠిన వ్రతముగ చేయనవసరము లేదు. సాధారణ విషయములయందు సాధారణముగ వ్యవహరించుచూ మౌనమును పాటించిన చాలును. అట్లు అభినయము చేయుట సాధారణముగ మాటలాడిన చర్య కంటే చెడ్డది. ఉహూ , ఓహో లాంటి మూగ గుర్తులు చేయుటచే యెక్కువ శక్తి నష్టపోవుట జరుగును. అట్టి పరిస్థితులలో మనస్సు గానీ, శరీరముగానీ ఎవిధముగను మౌనముగ నున్నట్లుగాదు. మౌన వ్రతము వలన భద్రపరచబడిన శక్తి జపము సల్పుట యందును, భగవధ్యానము నందును వినియోగ పరచుట మంచిది.

ఇంద్రియ చలనము లేకుండుటయే (ఇంద్రియములు తమ చపల కార్యములను చేయక నిశ్చలముగ నుండుటయే) ఇంద్రియ మౌనము అనబడును. ఈ మౌనమునకు కారణమైన మనస్సు ఇంద్రియముల నుండి ప్రసరించకుండుట వలననే ఇది సాధ్యము. అందువలన దీనిని కారణ మౌనము అని కూడా అంటారు.

శరీరమును కదలకుండగ నిబ్బరముగ నుంచుటను కాష్ట మౌనము అంటారు. నిద్రావస్థ యందు శరీరము కదలదు కానీ మనస్సు



పనిచేయుచునేయుండును. గాఢ నిద్రావస్థ యందుండుట కూడా మౌనమే. దీనిని సుషుప్తి మౌనమందురు. ఒక నిముషము పాటు కాష్ట మౌనమును పాటించుచూ వివిధ భంగిమలలో శరీరమును ఉంచుచూ ఆసనములను వేసినందువలన ఆ వత్తిడికి గురరైన అవయవములు ప్రాణ శక్తిని పోంది అవి ఉత్తేజ పడుట జరుగును. అదేవిధముగ మనస్సు కూడా ఉత్తేజ పడును.

కేవలము అంతర్ముఖమై ఆధ్యాత్మిక విషయములయందు మనస్సును లగ్నమొనర్చినను, అట్టి విషయములను బోధించుచూ ఇతరులను ఆధ్యాత్మిక అనువర్తనులుగా, అనుసరణీయులుగా చేయు ప్రయత్నములో చేయు ప్రసంగములు అంతర్ముఖమై జరుగును గాన దానిని మౌనముగనే పరిగణింపబడును.

మానసిక వృత్తులు, మానసిక వృత్తుల దిద్దుబాటులు లేనప్పుడు, మన అంతరంగముతో తన అనుసంధానము ఉన్నప్పుడు, ఇతరుల విషయమై అనవసర సంఘట్టనములలో శారీరకముగ గానీ, మానసికముగ గానీ పాల్గొననప్పుడు నిజమగు మౌనము మొలకెత్తును. ఇది సాధనమున సాధ్యమే. ఈ మౌనము యొక్క అంతిమ స్థితికి మహామౌనమని పేరు. ఇట్టి మహా మౌనమే బ్రహ్మ సాక్షాత్కారమునకు ద్వారము. ఇట్టి మహామౌనము కేవల ఇండివిడ్యువల్ అస్థిత్వపు “ఆది” అగును. ఈ “ఆది” ని స్వప్రయత్నముననే మన యోగము ద్వారానే మలచ వీలగును. ఈ ఆదికి మనకు గల అంతరమును తొలగించుటమే మన లక్ష్యము.

మౌనము అంతర్ముఖము అగుటకు మార్గమే కానీ అది లక్ష్యము కాదు. అందువలననే తపస్వి ముందు మౌని అయిననే కానీ ఋషి కాలేడు. మౌనము అచలమునకు సంకేతము కాదు. మౌనము గంభీరమునకు ఒక సంకేతము. ఒక సమయములో ఒకే విషయముపై ధారణ చేయుట కూడా మౌన ప్రక్రియయే.

సాధన ప్రారంభములో మనస్సును మౌనముతో అణచి ఉంచినను అది క్రమముగ సాధారణ మౌనముగా అలవాటు పడును. సాధారణమౌనమును సాధనలో పొందినతరువాత మన గమనికను అంతర్ముఖ గమన స్థాయికి చేర్చును. సాధారణముగ మనము మాట్లాడుచుండిన ఇతరుల మాటలను వినుట కుదరదు. అదే విధముగ సాధనలో మనము అంతర్ముఖ మౌనమును పొందిననే అంతరమునుండి వచ్చు సూచనలను, శబ్దములను గమనించుటకు వీలగును. అనగా

మౌనమునకు అంతరముగ శబ్ద తరంగ ఉత్పత్తి స్థానములు కలవు. ఇలాంటి ఉత్పత్తి స్థానములు అనేక స్థాయిలలో కలవు.

మన సిస్టమ్‌కు గల అనేక స్థాయిలలో ప్రతి స్థాయిలో ఒక నిశ్శబ్ద స్థాయి ఆ నిశ్శబ్దతకు అంతరముగ ఆ స్థాయీ కేంద్రము, ఆ నిశ్శబ్దము చుట్టూ కొంత ఆవరణ, ఆ నిశ్శబ్దమునుండి ఆ ఆవరణలోని ద్రవ్యరాశిని నిబద్ధతచేయు సామర్ధ్యము ఆ నిశ్శబ్దమునకు కలదు. అనగా నిశ్శబ్ద శక్తి అత్యంత సామర్ధ్యమైనదని చెప్పవచ్చును.

ఆత్మార్పణము వలన ఆత్మ మూలము మౌనమును పొంది తన ఆదితో అనుసంధానమగును.

నిశ్శబ్దము అనునది శక్తి హీనమైన అచలము కాదు. శక్తి వంతమైన స్తబ్దత. నిశ్శబ్దమునకు గల స్తబ్దతను యాక్టివేట్ చేసిన అది అద్భుతములను చేయగలదు. శక్తి దాగి ఉన్న నిశ్శబ్దమునకే గంభీరత అని పేరు. ఈ నిశ్శబ్ద గంభీరత తన ద్వారా వచ్చిన అన్ని శబ్దములను నియంత్రించనూ గలదు, నిర్వీర్యము చేయగలదు. ఈ నిశ్శబ్దమునకు అంతరముగ అంతర్వాణి దాగి ఉన్నది. ఇది ప్రతి ఇండివిడ్యువల్ కు అసలయిన బోధి అదే. దీని బోధనలే అసలయిన మార్గదర్శకములు. ఈ బోధనలను పొందుటకు యం.యన్. గారు ఈ క్రింది నామమును సాధన కొరకు ఇచ్చినారు.

**"Inthe heart of silence you will here a voice**
**Inthe heart of silence you will here a voice**
**Inthe heart of silence you will here a voice**
**Inthe heart of silence the voice, peace power and plenty"**

హృదయాంతరాళములోని నిశ్శబ్దమునుండి శబ్దములను వినవచ్చుననియు ఆ విధముగ వచ్చు శబ్దములు అనంత శక్తి తో గంభీరముగ శాంతముగ ఉండును. హృదయాంతరాళము లోతులకు పోయిన కొలది అనేక స్థాయిలు గోచరమగుచూ ప్రతి స్థాయి యొక్క గంభీరత పెరుగుచూ, ఆవరణలను శుద్ధి చేయుచూ పూర్ణ స్థితికి చేర్చును. ఈ విధముగ జరుగ గలందులకు మాస్టరుగారు వారి రెగ్యులేషన్స్ లో అనేక నామములను ఇచ్చినారు. అందువలన ప్రతి సాధకుడు మౌనము యొక్క ప్రాధాన్యమును గుర్తించి మాస్టరుగారు మనకొరకు దీని నిమిత్తము ఇచ్చిన కోర్సులను ప్రాసెస్ చేసి లబ్ధిని పొందవలసినది.



# FIRST ORIGIN
## under
## Master's view

. . . . గతసంచిక తరువాయి

## ముందు మాట

నాకు చిన్నప్పటినుండి ప్రతి విషయమును విమర్శనాత్మకముగ పరిశీలించుట అలవాటు. కమ్యూనిష్టు పార్టీ చేయు విమర్శనాత్మక వ్యాఖ్యానాలకు ఆకర్షితుడనయ్యేవాడిని. ఇంటియందు మా అమ్మ గారితో కలిసి కొంత మంది ఆడవారు చదువుకొను పురాణములను శ్రద్ధగా వినేవాడిని. వాటిని విమర్శక దృష్టితోనే స్వీకరించే వాడిని. అదే విధముగ మా కుటుంబ సభ్యులందరు ఈ యోగమును చేయు వారగుటవలన వారి మాటలకు ఆకర్షితుడనయి ఈ యోగములో 1976 లో చేరటము జరిగినది. యోగములో చేరినప్పటినుండి నా విమర్శనాత్మక దృష్టి ఈ యోగము మీద కూడా ఉన్నది. ఇప్పటికినీ అదే విమర్శనాత్మక దృష్టితో ఈ యోగమును ఆచరించుట జరుగుచున్నది. ఈ యోగము లోని ఆధ్యాత్మిక విషయముల గురించి అవకాశము దొరికినప్పుడల్లా మా నాన్నగారితో విమర్శకు దిగుతుంటే వారు నీవు ప్రాక్టికల్‌గా తెలుసుకోకుండా తెలిసీ తెలియని జ్ఞానముతో వాదులాటతో ఉపయోగము ఏముంటుంది, ఏదయినా తెలుసుకొని మాట్లాడాలి అని అనేవారు. అందువల్ల ఈ యోగమును పరిశీలనాత్మకముగనే చేయుట జరుగుచున్నది.

ఈ యోగములో చేరిన క్రొత్తల్లో మా గురువుగారు నాకు నెం:1 సాధన చేయమని చెప్పినారు. అప్పుడు మాగురువుగారితో గతములో రామ నామము జపించేవారు, ఇప్పుడు మీరు ఇంకొక మానవుని నామమును జపించమనుచున్నారు పెద్ద తేడా ఏమున్నది అని అడిగాను. అప్పుడు వారు ఇది రామ నామము లాంటిది కాదు చాలా శక్తి వంతమైనది ప్రయత్నము చేసి చూడు అని అన్నారు. ఆ నామమును శ్రద్ధతో సాధన చేయుచున్నాను. ఆ ప్రాసెస్ సాధన చేసే సమయములో

స్థూల శరీరమునకు ఆవలింతలు, కండ్ల వెంట నీరు మనస్సుకు మగత వచ్చెడివి. బాగానే ఉన్నది. గాయిత్రీ మంత్రమును అదే విధముగ చేసి చూచాను. అప్పుడు కూడా అదే విధమయిన స్పందన గమనించాను. అప్పుడు గురువుగారి వద్దకు వెళ్ళి గాయిత్రీ చేసినా కూడా నెం:1 కు వచ్చిన స్పందనే వచ్చుచున్నది మరల ఇంకొక మంత్రము ఎందులకు అని అడిగినాను. గాయిత్రీ మంత్రార్ధము ఈ మంత్రార్ధము ఒకటే కానీ కొంత తేడా ఉన్నది. అది తరువాత అర్ధమవుతుందిలే అని మాత్రము చెప్పినారు. ఆ సమాధానముతో అప్పటికి సరి పెట్టుకున్నాను. కానీ పరిశీలన మాత్రము వదలలేదు. ఈ సమస్య గురించి ఇప్పటికి నాకు అర్ధమయ్యింది ఏమిటంటే రెండు మంత్రములు జపించేటప్పుడు వచ్చేది ప్రాణ ధారే. కానీ గాయిత్రీ మంత్ర జపము చేయునప్పుడు సూర్యుని ద్వారా విశ్వావరణలోని కాస్మిక్ ప్రాణా అనియు, మాస్టరుగారి నెం:1 చేసేటప్పుడు వచ్చేది స్వంత ప్రాణా అయిన మెమోరియా యాంబ్రోజ్ అనియు అర్ధమయినది. మన గమనమునకు వచ్చేది మన శారీర మానసిక స్థితుల స్పందన మాత్రమే. ఎక్కడ నుండి వచ్చునది అనే విషయము గమనిక ఉండుటలేదు. ఒక పాత్రలో మురికి నీరు పోసినను, మంచినీరు పోసినను పాత్ర కదులుతుంది, ఆ కదలికకు కదిలించే దాని తేడాను బట్టి కదలదు. ఆ తేడా తెలియవలెనంటే ఇంకా సూక్ష్మ గ్రాహ్యస్థితి అవసరము. ఈ విధముగ సాధనలోని ప్రతి విషయమును పరిశీలించుట జరుగుచున్నది. అదే పద్ధతిలో ఈ క్రింది విషయములు.

ఇప్పటి వరకు సమాజంలో మానవుణ్ణి శాసించే పారమార్ధిక సాంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లు కాలానుగుణంగా మారుతూ ప్రస్థుత స్థితికి వచ్చినవి. సమాజం లో శాశ్వత విలువలు పట్టుతప్పిన ప్రతిసారి ఒక మహోన్నతుడైన ఆధ్యాత్మిక గురువరేణ్యులు అవతరించటం, ఆ విలువలను కాలానుగుణ్యమైన రీతిలో సరిదిద్దటం జరుగుతూ ఉన్నది. వారు ఏర్పరచిన పద్ధతిని కొంతమంది జనబాహుళ్యం వారిని వారి సిద్ధాంతములను అనుసరించుట జరుగుచున్నది. ఈ విధముగ జరిగిన మార్పులన్నింటిని శ్రీ శంకరాచార్యుల వారు తమ తర్క చాతుర్యముతో వేదములు చెప్పిన విషయములను పున: ప్రతిష్ఠించి వేదములలో చెప్పిన ఆధ్యాత్మిక రహస్యములకంటే



గొప్పవిషయములను మానవ మాత్రులు చెప్పలేరనియు, అవి దేవ దత్తములనియు చెప్పి ఆ సాంప్రదాయములు చెరిగి పోకుండా ఉండునట్లుగ అనేక ఏర్పాట్లను స్థిరపరచి వాటికి శాశ్విత ప్రాతిపదికను చెరగని విధముగ ఉండునట్లు చేసిరి.

కానీ 19వ శతాబ్దమునాటికి శంకరాచార్యుల అభిప్రాయములను కాదనకుండగనే అనగా “ఏకం సత్” అనే భావమునకు బేధము లేకుండానే అనేక ఆధ్యాత్మిక సాంప్రదాయములు అనేక వ్యక్తుల ద్వారా వచ్చినవి. ప్రతి వారు తమదైన ఒక మార్గమును ప్రవేశ పెట్టుట, వారిని అనుసరించు అనుయాయులు ఏర్పడుట జరుగుచున్నది. ఒక వ్యక్తి ఉన్నత స్థితికి చేరుట, అతనిని పూజించుట అనే సాంప్రదాయము బాగా ప్రబలినది. దేవతా నామ రూప ఆరాధన హిందూ ధర్మముగ అనాది నుండి మనకు ఉన్న సాంప్రదాయము. ఏ నామ రూపమునకైనను మూలము పరబ్రహ్మమే. ఏ నామమును ఆరాధించినను వారు పరబ్రహ్మ స్థితికే చేర్చెదరు అని అభిప్రాయము. ప్రతి నామ రూప స్థితి పరబ్రహ్మములో ఒక ఆవరణ మాత్రమే. నామ రూపములు మార్పునకు లోబడినవియే. మనము మార్పులేని స్థితిని అనగా శాశ్వతత్వమును పొందవలయునన్న ఈ అశాశ్విత స్థితులను పట్టుకొనిన ప్రయోజనము లేదు.

మనము ఇప్పటివరకు విచారించిన అన్ని సాంప్రదాయముల సారము ప్రకారము పరబ్రహ్మము అనాది, జీవులు అనాది, ఈ విశ్వము అనాది. వీటి మూలములు అంతు చిక్కని విషయములు. వేదములు అపౌరుషేయములు, మానవ బోధనలు కావు. దైవీయమైనవి. దివ్య దత్తములు. అయినను మనకు పైన చెప్పిన మూటి గురించి నిస్సంశయముగ విశ్లేషణాత్మకముగ వివరించలేదు.

1910లో మాస్టర్ సి.వి.వి. గారు ఈ విషయముల గురించి తనలో తను మదన పడు కాలములో పైవిషయముల పరిష్కారమును ఈ విశ్వమునకు అందించ దలచి ఈ విశ్వమునకు కారణమైన వాని అధిపతి (పరబ్రహ్మము) మాస్టరుగారిని ఎన్నుకొని ఒక నూతన ఆధ్యాత్మిక వ్యవసాయమును అందించిరి. ఆ విధానము దివ్యమైనది. విశ్వాతీత ఆది స్థితినుండి అందించబడినది. పరబ్రహ్మము యొక్క సంకల్పమును ఈ విశ్వమునకు అందించుటకు ఈ విశ్వమూలము అయిన యం.టి.ఎ. గారి ద్వారా సి.వి.వి. గారికి అందించబడినది. యం.టి.ఎ. గారు

ఇప్పటివరకు ఈ ప్రపంచమున మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తులుగ పరిగణింపబడిన వారినందరిని సి.వి.వి గారి వద్దకు చేర్చి ఈ నూతన విధానమును వారికి లోకొద్ధరణ కొరకు అందించి, వారిచే అనుష్టింపచేసి, ఆధ్యాత్మిక అతి సూక్ష్మ క్రియావిధాన ఫలితమును మానవాళికి అందించుటకు కృషి చేసిరి. వారి కృషి షలితమే ఇప్పుడు మనమందరము ప్రాక్టికల్ యోగా అనే అనుభవ పూర్వక నూతన విధానమును అనుసరించుచున్నాము.

ఈ నూతన విధానమును అనుష్టించుటకు మాస్టరుగారు మూడు ముఖ్య విషయములను పాటించమన్నారు. అవి

**1.** Be sincier to your self - ఆత్మ సాక్షి గా నిష్కపటిగా ఉండుట.

2. Be pumctual to your practice - సమయపాలనతో సాధన

3. Be obidient to your Master -యజమానియెడ విధేయతతో ఆజ్ఞానువర్తన

ఈ సిద్ధాంతములను ఆచరణలో పెట్టుకొనుట ప్రతి సాధకుని బాధ్యత.

ఈ విధానమున సాధన చేస్తూ చేస్తూ ఉండగా నాకు కొన్ని సందేహములు వచ్చినవి. ఈ విధముగనే ఈ యోగమును ఎందుకు చెయ్యాలి. ఇది ఇప్పటివరకు అనేక మంది మహానుభావులచే చెప్పబడ్డ అనేక సిద్ధాంతముల కంటే ఏవిధముగ భిన్నమైనది. ఎన్నోరకముల విధానములు ఇప్పటికే అనుసరణలో ఉండి సాధకలోకమును సంశయాత్మక స్థితిలో పడవేయగా మరల మరియొక విధానము వాటికి తోడయినదా? లేక ఈ యోగము ప్రస్తుత సంశయాత్మక స్థితినుండి బయట పడవేస్తుందా? అసలు ఈ యోగము ఏమి చెబుతుంది? అనే విషయములు మనసులో తొలచుచున్నవి.

నాకు ఎలాంటి ఇతర యోగముల గురించి తెలియదు. కానీ భగవద్గీత పుస్తకములోని శ్లోకములకు గల తాత్పర్యములను జిజ్ఞాసతో చదువుట జరిగినది. అంతియే గానీ ఏ ఇతర సాధనలను ఏ గురువుకడను అనుసరించి ఎరుగను. మా కుటుంబములో చాలవరకు ఈ యోగమును చేసుకుంటున్నారు. వారి మాటలు బాగా మనసుకు నచ్చి నేను **1976** లో ఈ యోగములో చేరాను. ఈ యోగములో చేరుటకు మాగురుదేవులు శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారి వద్దకు నేను వెళ్ళినప్పుడు వారు నన్ను "నీవు ఈ యోగములో ఎందుకు చేరాలని అనుకుంటున్నావు" అని



అడిగారు. దానికి నేను సమాధానముగా "ఈ యోగము సంగతి తేల్చుకుందామని" అని సమాధానము చెప్పటం జరిగింది. దానికి వారు "తేల్చుకోవటం నీవల్లేమవుతుంది, తెలుసుకో చాలు" అని అన్నారు. చేరినప్పటినుండి అదే జిజ్ఞాస. ఈ యోగములో ఏమిటి ప్రత్యేకముగ ఉంది? అనే ప్రశ్న ఎప్పుడూ ఉంటూనే ఉన్నది.

మాగురువుగారు పుస్తకములను చదువుట వల్ల ఏమీ ఉపయోగము లేదు. సాధనే ముఖ్యము, అని చెప్పుట వలన ఎలాంటి ఆధ్యాత్మిక పుస్తకములను చదివెడివారము కాదు. అందువల్ల వారు చెప్పిన విధముగ సాధన చేయుట, సాధనలో మనస్సుకు వచ్చు ఆలోచనలను విశ్లేషణచేయుట జరుగుతూ ఉండేది. సంశయములను వారిద్వారా నివృత్తి చేసుకొనుట జరిగేది. ఏవేవో విషన్స్ వచ్చేవి. వాటి గురించి గురువుగారితో చెప్పుకొనెడివాడను. ఆ విషన్స్ ఎక్కువగా వెలుగులు, వెలుగుతూ ఉండే లైన్స్, వర్టికల్ లైన్స్, హారిజాంటల్ లైన్స్, కొన్ని కలర్స్, కొన్ని రూపములు, కొన్ని శబ్దములు వచ్చెడివి. వీటిని గురించి వారిని అడిగినప్పుడు ఒక్కోసారి చెప్పేవారు, ఒక్కోసారి నీకే తెలుస్తుందిలే అనే వారు. ఆ వచ్చిన వాటిని నాకు తోచిన విధముగ విశ్లేషణ చేసుకునేవాడిని. అప్పుడు నేను అనుకునేవాడిని ఈ విధంగా "Practice means process of working upon one's feelings" అని. సాధనలో జరిగే క్రియా విధానము సాధకుని భావముల విశ్లేషణమే అని అర్ధమయ్యేది. నన్ను యోగము ఏమి చేస్తున్నది అనే భావము ఎపుడూ ఉండేది.

ఒకసారి సాధనలో "A" అనే అక్షరము కనబడినది. ఆ విషయము గురువుగారికి చెప్పాను. మంచిదే అన్నారు, అంతే కానీ ఏమీ చెప్పలేదు.కొన్నాళ్ళు పోయిన తరువాత ఉదయం జనరల్ ప్రాక్టీస్ అయిన తరువాత 7 గంటల సమయములో వారి అల్మేరా నుండి ఒక పుస్తకమును తీసి అందుండి యాదృశ్చికముగ తెరవబడిన పేజీని చూపించి ఇది చదువు అని అన్నారు. అందులో "A" అనే లెటరు ప్యూర్ లవ్‌కు సంకేతమని, ప్యూర్ లవ్ అనేది "జీరో హేట్రెడ్" వద్ద అనగా హేట్రెడ్ అంతమయిన తరువాత ప్యూర్ లవ్ మొదలవుతుందని, అది వర్టికల్ లెవెల్స్ లోనే సాధ్యమని అవగాహన అయినది. అప్పుడు ఆలోచన

మెదలయినది. మరి నాకు కనబడిన “A” కు అర్థమేమిటి అని. ఈ యోగము కూడా అన్ని యోగముల లాగా అందరిని ప్రేమించండి అని చెబుతున్నది అని అనుకున్నాను. నాలో ద్వేషము లేని ప్యూర్‌లవ్ పని చేస్తున్నదని చెప్పుటకు సంకేతము కాబోలు అని అనుకున్నాను. కానీ నాలో ద్వేషము పోయినట్లుగ నాకు అర్థమగుట లేదు. అది ఉంటూనే ఉన్నది. తెలుస్తూనే ఉన్నది. మరి ప్యూర్ లవ్ ఎట్లా పనిచేస్తుంది. ఆ కనబడిన దానికి అర్థమేమిటి? మన యోగము ప్రతి వానిలోని సామూహికత్వపు అస్థిత్వములను విడగొట్టవలయును గదా! మనకు గల ప్రతి నామమునందు ఎన్నో విధములుగ మనకు గల బంధములను తొలగించును, బాగుగనే ఉన్నది. మరి ద్వేషము పోయేదెప్పుడు, ఇలాంటి ఆలోచనలకు సమాధానము దొరకలేదు. ఆ విషయము గురువుగారితో చర్చించుట జరిగినను అవి అన్నియు నీకే తెలుస్తవి అని మాత్రము అన్నారు. కానీ సమాధానము చెప్పలేదు. కొంత కాలమునకు ఈ విషయమును గురించి ఆలోచించగా నాకు అర్థమయినది ఏమిటంటే “లవ్” , “హేట్రెడ్” లు రెండూ ప్రాపంచికమైనవి. ఇవి రెండూ ఎట్లా ఉన్నా హయ్యర్ లెవెల్ లో వీటికి సంబంధములేకుండా ప్రతి ఒక్కరూ అందరికోసం పాటుబడటమే అయి ఉంటుంది అని అనుకునేవాడిని. మనకు ఇష్టమున్నా లేకున్నా కొన్ని పనులను మనకు తెలియని అతీత శక్తి మనచేత చేయిస్తుంది. ఆ అతీత శక్తికి ఉన్నదే ప్యూర్ లవ్ అని అర్థము చేసుకున్నాను. కానీ మన యోగమును ఎంతో కొంత అర్థము చేసుకున్నతరువాత ప్యూర్ లవ్ అంటే మన మాగజైన్ లో ప్యూర్ లవ్ గురించి వ్రాసిన విధముగ అర్థమగుచున్నది.

ఆ తరువాత ఆ పుస్తకమును వారి పర్మిషనుతో చదువుట జరిగినది. అప్పటినుండి మన యోగమునకు సంబంధించిన పుస్తకములను మన యోగ సిద్ధాంతమును తెలుసుకొనుటకు జదువుట జరిగినది. ఇతర ఆధ్యాత్మిక విషయములకంటే ఈ విధానము భిన్నమయినది అని అంటున్నారు కాబట్టి ఇతర ఆధ్యాత్మి విషయ సంగ్రహమువలన ఉపయోగము లేదు. ఈ యోగములొ ఏమి చెప్పబడినది అనే విషయము తెలుసుకోవాలి అనే జిజ్ఞాస యొదలయింది. ఎవరయినా ఏ ఆధ్యాత్మిక విషయములను చెప్పినా అవి అన్నీ ఇతర యోగములలో చెప్పినవే గదా అని అనిపిస్తుంది. పోనీ మన యోగ గ్రంథములను చదువుదామా



అంటే మనకు అభ్యమయే మాస్టర్స్ నోట్స్, యం.టి.ఎ. లెటర్స్, ప్లానెటరీ రెగ్యులేషన్స్ మొదలగునవి అసలు అర్థము కావు. మిగినిన మనయోగ పుస్తకములు అన్నీ యోగము ఎప్పుడు ప్రారంభమయింది, మాస్టరుగారి పుట్టుపూర్వోత్తరాలు తప్పితే ఏమీ ఉండదు. అందరూ చెప్పేది ఒక్కటే - అదే రోగములు నయముచేస్తుంది అని. ఈ పని ఇప్పటివరకు మహాత్ములు చాలామంది చేసి చూపించారుగదా! అంత మాత్రమున ఈ యోగము గొప్పదా? అనే ప్రశ్న ఉండేది. అదీగాక ఆ పని స్థూల శరీరమునకు సంబంధమే కదా! ఈ స్థూలము వదిలిన తరువాత ఆ బాధలు వెంట రావు కదా! ప్రస్తుత స్థూలమునకు కాన్సర్ జబ్బు చేస్తే వచ్చే జన్మలో వచ్చే స్థూలమునకు కూడా కాన్సరు వస్తుందా! రాదు కదా! అంత మాత్రమున ఈ జన్మలోని శరీరబాధలు నివారణ అయినంత మాత్రమున ఆధ్యాత్మిక ఉన్నతి వచ్చినట్లా? ఈ విధమయిన ఆలోచనలు వస్తూ ఈ యోగము ఇచ్చే ఆధ్యాత్మిక ఉన్నతి ఏమిటి? అనే ప్రశ్న మనస్సులో ఎప్పుడూ ఉంటూ ఉన్నది.

ఈ యోగము మనకు ఏమి బోధిస్తున్నదో తెలుసుకోవాలి అనే జిజ్ఞాస పెరిగింది. ఈ విషయములను పి.యస్.అర్.శర్మ గారితో మాట్లాడుతుంటే, వారు నాకు గల అభిరచిని గమనించి వారు వ్రాసి ఉంచుకొనిన వ్రాత ప్రతిని ఇచ్చారు. ఆ ప్రతిని గురించిన వివరములు ఇక్కడ ప్రస్తావించుట అవసరము.

మాస్టరుగారు స్వయముగ బోర్డుమీద వ్రాసి వివరించిన యోగ విషయములను కొందరు మీడియములు వ్రాసుకొనిరట. పి.యస్.ఆర్.శర్మ గారి మేనమామ గారు అప్పట్లో మీడియములందరినీ కలిసి వారి వద్ద బధ్రపరచుకొనిన, (మాస్టరుగారు చెప్పిన వాటిని) వాటిని దొరికినంత వరకు వ్రాసుకొనిరి. పి.యస్. శర్మగారు అర్.యం.యస్.లో పనిచేస్తున్న రోజులలో మద్రాసు వెళ్ళేవారు. శర్మ గారి మేనమామ గారు, అందరు మీడియములను కలిసి వ్రాసుకున్న వాటిని, బధ్రపరచి, వాటిని ఒక క్రమ పద్ధతిలో తారీఖుల వారీగా ఏర్పరచి, మరల వ్రాసిరి.

పైన చెప్పిన వ్రాత ప్రతిని పి.యస్.ఆర్.శర్మగారు నాకు ఇచ్చిరి. దానిని చదవగా చదవగా కొంత అర్థమయ్యేటట్లుగ ఉంటుంది, కానీ పూర్తిగా అర్థమయింది అనుకొనుటకు వీలు లేకుండా ఉండేది. సాధనలో వాటిమీద వచ్చే ఆలోచనలను

వాటికి జతచేసుకుంటూ అర్థమయినవాటిని మరియొకసారి చూచుకొనుటకు గుర్తు కొరకు డైరీలో వ్రాసుకుంటూ ప్రయత్నము చేసే వాడిని. మాస్టరుగారి నామములలో చాల అర్థము ఉన్నదని వాటిని నాకు అర్థమయ్యే పద్ధతిలో విశ్లేషణ చేసుకొని నోట్ చేసుకొనుట జరిగెడిది. కానీ మన యోగములో చాల పదములు సైంటిఫిక్ వర్డ్సుగా ఉండుట వలన వాటి విశ్లేషణ మొదలు పెట్టాను. అప్పుడు కొంత అర్థమయినట్లు, అర్థము కానట్లు ఉండేది. అయినను పట్టు విడువని విక్రమార్కుని వలె అవే విషయములను చదివెడి వాడిని. కనీసం వంద సార్లయినా చదివి ఉంటాను. ఈ విధంగా జరుగుతున్న రోజులలో 1999లో ఒక సారి కుంభకోణము కుటుంబ సమేతంగా వెళ్ళాము. అక్కడ ఒలిడియర్ 9 నామమును మాత్రమే అనేక సార్లు ప్రాసెస్ చేయుట జరుగు చున్నది. అక్కడకు వచ్చిన ప్రతి సాధకుని చేత కొన్ని సార్లు చెప్పించుట మిగిలిన వారు ప్రాసెస్ చేయుట జరిగినది. అప్పుడు నన్నుకూడా ఈ నామమును చెప్పమన్నారు. అప్పుడు నేను ఆ నామమును నేను అర్థము చేసుకున్న పద్ధతిలో ఎక్కడ ఎప్పుడు ఎట్లా ఆపి చదువుతే బాగుంటుంది అని అనుకున్నానో అట్లా ఆపుతూ చదువుట జరిగింది. ఆ ప్రాసెస్ అయిపోయిన తరువాత శ్రీ భావన్నారాయణ, ఖమ్మం, నా దగ్గిరకు వచ్చి "అందరూ ఎట్లా చదివారో ఆ విధంగా చదవాలి, అది పద్ధతి. అంతేకానీ నీకు ఇంగ్లీషు వచ్చునని నీకు తోచిన విధంగా చదువుటకు ఇది నీ యిష్టం కాదు" అని అన్నారు. వారి మాటలకు నాకు రోషం వచ్చి అప్పటి నుండి నా పద్ధతిలో ప్రతి నామమును అర్థము చేసుకొనుటకు ప్రయత్నము చేసుకొనుటను ఒక ఛాలెంజ్ గా తీసుకొని ప్రయత్నమును కొనసాగించుట జరిగినది.

అప్పటికి ఒక విషయము అర్థమయినది. మాస్టరుగారి యోగా థియరీ అంతా వారు ఏర్పాటు చేసిన నామములలోనే ఉన్నదని. కానీ ఈ నామములు అర్థమగుట కుదిరే విషయము కాదు.

2000 జనవరి లో మా గురువుగారి వద్ద చేరిన యోగ మిత్రులము అందరము కలిసి కట్టుగ యం.యన్. గారు సీరియల్ గా వ్రాసి ఉంచిన నామములను ఒక్కొక్కటిగా ప్రతి నామమును నెల రోజుల చొప్పున చేయుదము అని అనుకొని మా గురువుగారి పర్మిషన్ కొరకు అడిగితిమి. అప్పుడు వారు



"అది కుదిరే పని కాదు కానీ మీ ప్రయత్నము మీరు చెయ్యండి" అని అనిరి. కొద్దిమందిమి ఆ విధముగ సాధన చేయుటకు మొదలు పెట్టినాము. కోఆర్డినేషన్ మెదట్లో ఉన్నది కానీ ఒకరి కొరకు ఒకరము వెయిట్ (ఆగుట)చేయుట వలన అనవసర జాప్యము జరుగుచున్నది. ఆవిషయమును గురువుగారికి తెలియచేయగా, "నీ పని నీవు చేసుకో, అందరి సంగతి నీకెందుకు" అని అనుట వలన ఆ నామములను చేయుట కొనసాగించుట జరిగినది. ఆ క్రమములో యం.యన్. గారి నామములను షుమారు 260ల నెంబరు వరకు పూర్తి చేయుట ఆ తరువాత రెగ్యులేషన్స్ చేయ తలపెట్టి, శని రెగ్యులేషన్స్ తో మొదలు పెట్టుట జరిగినది.

2006 లో బుధ రెగ్యులేషన్స్ చేయుచున్న రోజులవి. 2006 మార్చి 31వ తేదీ శుక్రవారం,తెల్లవారుఝామున రోజూ మాదిరిగా 3-50 నిముషములకు లేవటం జరిగింది. గురువుగారి రూపమును తలచుకుంటూ మంచము మీదనే కూర్చొని ఉన్నాను. అప్పుడు "నా లోయర్ కాన్షస్‌కు పై లెవెల్ నుండి ధారాపాతముగ ఎప్పుడూ వినని విషయముల గురించి క్రిందకు నెట్టబడినట్లుగ తెలియుచున్నది. ఆ విధంగా షుమారుగా 10 నిముషముల పాటు జరిగినదని నా ఊహ. నాకు తెలియచెప్పు విషయములు అర్థము కావటములేదని పెద్దగా అరవటము జరిగినది. కానీ ఆ విధముగ క్రిందకు పడటము మానలేదు. కొంత సేపటికి ఆగి పోయినది. కొద్దిగ భయము కూడా కలిగినది". అప్పుడు ప్రక్కన ఉన్న మా ఆవిడను నేను పెద్దగా అరచిన విషయము అడుగగా నాకేమీ వినబడలేదని చెప్పినది.

ఆ రోజు వేడి చేసి నోటి పూత మొదలయి మరుసటి రోజునకు బాగా ఎక్కువ అయినది. రోజుకు నాలుగు సార్లు కూల్డెన్ నేమ్ చేసుకున్నాను. మూడు రోజులకు తగ్గినది. దీనివలన ఆ రోజు వచ్చిన అనుభవమునకు అనుసరించియే ఈ నోటిపూత వచ్చినదని తలచితిని. ఆ విధముగ నేను ఫీల్ అయినది ఒక యదార్థపు అనుభవమే అని అనుకొనుట జరిగినది.

అప్పటినుండి బుధ రెగ్యులేషన్స్ చేసుకుంటుంటే ఆ నామములలోని విషయము అర్థమయినట్లుగ స్ఫురించేది. ఆ విధముగ స్ఫురించే అర్థములను పుస్తకములో వ్రాయుట మెదలు పెట్టాను. ఆ స్ఫురించేటప్పుడు ఇంకొక కాన్షస్ నాలో ఉన్నట్లుగ ఫీల్ అయ్యేవాడిని. కానీ బాహ్యవిషయములలో మామూలుగా

బాహ్య జ్ఞానముతో మెలగ గలిగే వాడిని. కానీ ఆ అంతర్జ్ఞాన స్ఫుహ అనుసంధానము అంతరాయము లేకుండా ఉండేది. ఏదో ఒక నిర్ణయ సమయములో అనేది లేకుండా నాకు అవకాశము దొరికినప్పుడల్లా రెగ్యులేషన్స్ నామములకు అర్ధము వ్రాయుట కుదిరేది. ఆ అంతర్జ్ఞాన స్పృహ ఉండేది. ఈ విధముగ మాస్టరుగారి రెగ్యులేషన్స్ నామములకు అర్ధము వ్రాసుకొనుట జరిగినది. అవి అన్నీ 7 లేక 8 వాల్యూమ్స్ అయినవి. ఈ విధముగ వ్రాస్తున్నట్లు గురువుగారికి మధ్యలో అప్పుడప్పుడు చెప్పుచూ వచ్చాను. ఒక సారి మా గురువుగారు పిడుగురాళ్ళ వచ్చినప్పుడు వాటిని అన్నింటిని వారి చేతిలో పెట్టి ఇవి అన్నీ ఏమి చేసుకుంటారో మీ ఇష్టం అని అన్నాను. వాటిని వారు తెరిచి చూడకుండగనే నీ దగ్గిర ఉంచు అని అన్నారు. (గురువుగారు కనీసము తెరిచి చూడలేదే అని బాధ వేసినది.) అందు వల్ల వాటిని అట్టేపెట్టాను. వాటిని నేను మరల ఇంకొక పర్యాయము చదివితే అర్ధమయ్యేది కాదు. మరల అర్ధము చేసుకొనుటకు కొంత ప్రయత్నము చేయవలసి వచ్చేది. అవి విపులీకరించ బడక చాల క్లుప్తముగ, విశ్లేషణలేక, ఉండుట వలన ఆ పరిస్థితి. వాటిలో కొన్నింటిని శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తిగారికి, రాజమండ్రి హనుమంతరావుగారికి చూపించుట జరిగినది. అవి అర్ధమగుట కష్టముగ నున్నదని వారనుట జరిగినది. అందువలన అవి అందరకు అర్ధమయ్యే రీతిలో వ్రాయబడలేదని అనుకున్నాను. అప్పట్లో నేను వ్రాసిన ఏ వ్యాసమయినా తొందరగా అర్ధమయ్యేటట్లుగ ఉండేది కాదు. అందులకు కారణము విపులముగా విషయమును వివరించలేక పోవుట అని అనుకుంటాను. పది మాటలలో చెప్పవలసిన విషయమును 4 లేక 5 మాటలలో చెప్పుట, ఆ చెప్పిన మాటలలో చాలా మాటలు మాస్టరుగారు వాడు పర్యాయపదములగుట వాటిని అర్ధమగునట్లుగ వివరించక పోవుట అయి ఉంటుంది.

ఆ తరువాత 2010లో మాస్టర్స్ నోట్సు చదివి అర్ధము చేసుకొనుటకు ప్రయత్నము జరిగినది. ఆ ప్రయత్నములో కూడా నా అంతర్జ్ఞాన బ్రోధ సహకారము అందినది. ఆ ప్రయత్నములో ఈ "ఫస్ట్ ఆరిజిన్" అనేదానిని వ్రాయుట జరిగినది. అది అంతయు ఇంగ్లీషు లోనే వ్రాసుకున్నాను. దానిని ఇప్పుడు మన యోగాజర్నల్ నిమిత్తం తెలుగులోనికి అనువదించుచున్నాను. అప్పటికంటే నేను



ఇప్పుడు వ్రాసే విధానము కొంత సరళతకు మారినదని మిత్రులు చెబుతున్నారు. అందువలన ఈ "ఫస్ట్ ఆరిజిన్" అనే భాగమును అందరికీ అర్ధమయ్యేటట్లు అందించుటకు ప్రయత్నిస్తాను.

ఇప్పుడు మాగజైన్ లో మాస్టరుగారి పారిభాషిక పదములను వివరించుట, సింబల్స్ గురించి తెలియజేయుట, మొదలగు వివరముల వలన ఇకమీదట కొంత సులభత ఏర్పడునని అనుకొనుచున్నాను.

ఈ వ్రాయు దానికి దివ్యత్వమును ఆపాదించుటకొరకు ఇది అంతయు మాస్టరుగారు చెప్పి వ్రాయించారు అని నేను అనటములేదు. ఈ వ్రాయునది నా అంతర్జ్ఞాన స్ఫురణకు అందిన వివరణ మాత్రమే. ఇది ఆటో రైటింగ్ లాంటిది కాదు. పుస్తక జ్ఞానము, సాధనలో వచ్చు వివరణల ఆధారము, నాకు స్ఫురించిన వివేక జ్ఞానముల కూర్పు మాత్రమే.

ఎప్పుడూ "తమరు మాకు నియోగించు ధర్మమును నెరవేర్చుటకు తగిన వానినిగా చేయుడు" అనే మాటల గురించి ప్రత్యేకముగ ఆలోచించుట, ఇప్పుడు నేను చేయు పని నాకు మాస్టరుగారు వప్ప చెపిన పనా లేక దీనిని నేను నాఅంతట నేను తగిలించుకొని చేయుచున్నానా? అనే ప్రశ్న వేసుకుంటునే ఉంటాను.

కానీ ఈ విషయములను వ్రాయునప్పుడు వచ్చు ఆటంకములను గమనించుచూ ప్రతి ఆటంకము అప్పుడు, నేనువ్రాయు విషయమును పునరాలోచించుకొను అవసరము ఉన్నటుగ ఆ ఆటంకమును నా కొరకు వచ్చు సూచనలుగ గ్రహించి వ్రాయుట జరిగినది. ఏదయినా ఒక విషయము మీద ఆలోచన స్ఫురించకపోయి నట్లయితే కాసేపు వ్రాయుట ఆపి నెం.1 చేసుకొనుట లేక నా శ్రీమతి శారదకు చెప్పుట చేసెడివాడను. ఆ టైమ్ లో మా గురువు గారి రూపము కానీ మా ఆవిడ రూపము గానీ కనబడెడిది. ఆ తరువాత అందులోని విషయములు సందర్భమునకు తగిన విధముగ స్ఫురించెడివి. లేక అవసరమైన విషయములు బాహ్యమునుండి తెలిసెడివి. ఎప్పుడూ ధ్యాస వాటి మీదనే ఉండుట వలన ఏ చిన్న సందర్భము నా దృష్టికి వచ్చినను దానిని నాకు అవసరమైన సమాధానముగా మలచుకొనుట జరిగెడిది.

మనం నమ్ముకున్న పనిని మనం నమ్ముకున్న జ్ఞాన ఖండం (మనగైడ్)

మన చేత చేయించటానికి అవసరమైన వాతావరణం మనకు కావలసిన పరిస్థితులు మన చుట్టూ కల్పించ బడతాయి అని నా నమ్మకం. దీనికి నమ్మకమే మూలము. మన నమ్మకమే మనలోపల నుండి దానికి కావలసిన ఫోర్సును బయటకు వచ్చునట్లుగా చేసి ఆ పనిని మనచేత చేయబడునట్లుగ కల్పింపబడుతుంది. మనం చేయవలసిందల్లా
continuous involvement and attachment మరియు తపన.

"మన తపనే మనకు దారి చూపుతుంది."(4-2-2006 న నేను నా డైరీలో వ్రాసుకున్న మాటలు)

పైన తెలిపిన విధముగ ఈ "ఫస్ట్ ఆరిజిన్" అనే దానిని వ్రాయుట జరిగినది. దానిని 27-7-2010 న మొదటి సారి ప్రింట్ తీసుకున్నాను.ఆ తరువాత దానిని మరల మరల చదువుతూ నాకు బాగా అర్థమయ్యేటట్లుగ సవరణలు చేసుకున్నాను. ఆ సవరణలు చేసిన ప్రింట్ ను 2011 "మే" లో పి.యస్.ఆర్. శర్మగారికి చదువుటకు ఇచ్చినాను. వారు రెండు సార్లు చదివిరి. అర్థమయి అవనట్లుగ ఉన్నదనినారు. ఇప్పుడు దానిని ప్రస్తుతపు జ్ఞానముతో తెనిగించుటకు ప్రయత్నము చేయుచున్నాను. మాస్టరుగారు ఫస్ట్ ఆరిజిన్ గురించి అక్కడక్కడ మాస్టర్స్ నోట్స్ లోను వారు బోర్డు మీద వ్రాసి విపులీకరించిన వాటిని అన్నింటినీ నేను అర్థము చేసుకున్నవిధముగ అనుసంధాన పరచి ఇచ్చుచున్నాను. ఇది సాధకులకు ఉపయోగ పడగలదని నా నమ్మకము. ఈ వ్రాసిన దానిని ఒక నిర్ణయ సూచికగా తీసుకొనక, ఒక ఉపకరణముగా గ్రహించి వారి వారి విజ్ఞతతో మాస్టరుగారి లిటరేచర్‌ను అర్థము చేసుకొన వలసినది.

ఇట్లు
జె. నారాయణ మూర్తి
పిడుగురాళ్ళ యోగా స్కూల్

మిగతా . . . . . రాబోవు సంచికలో



# Symbols - Explanation

## Line , Row and Angle

. . . . గతసంచిక తరువాయి

యాంగిల్ కాలమ్(Angle column) : యాంగిల్ లోపల ఇంకొక యాంగిల్ ఏర్పడునట్లు గా ఒక మూలములోని యాంగిల్ తానుగా ఘనీభవించుట జరుగును. అనగా ఒక మూలము తన రూప రహిత స్తితి నుండి రూప స్థితికి మహాపరనిర్వాణ లెవెల్ నుండి జరుగును. అక్కడ జరుగు రూప స్థితికి మొదట ఒక కిరణము ఏర్పడుట, ఆ కిరణము క్రమముగ అన్ని లెవెల్స్‌లో ఘనీభవిస్తూ చివరగా స్థూలము వరకు ఏర్పడుట జరుగును. ఇలాంటి కొన్ని ఘనీభవములు స్థూలము వరకు జరుగక పోవచ్చును. అది కూడా సంభవమే. స్థూలము వరకు జరిగిన ఘనీభవమునకు ఆధారము మహాపరనిర్వాణములోని మొదటి ఘనీభవమే కారణము. స్థూలములోని చలనమునకు ఈ మూలములోని ఆధారము యొక్క చలనమే కారణము.

ఈ ఆధారము ను మనము సూక్ష్మ అతిసూక్ష్మముగ పరిశీలించిన మహాపరనిర్వాణలో విశాలతగ ఉండి స్థూలమునకు చేరునప్పటికి అతి చిన్నదిగ ఉండును. (ఇది ఎట్లనగా ఒక జండా కర్రను నిలబెట్టిన సిమెంట్ దిమ్మను గమనించిన అర్థమగును. జండాకర్ర దిమ్మ లేకుండా నిలబెట్టిన అది ఊగిసలాడుతూ నే ఉండగలదు. కానీ దిమ్మలో దానిని ఉంచి దిమ్మ పరిమాణమును క్రమముగ తగ్గించుచూ వచ్చిన ఆకర్ర లోతు పెద్దదిమ్మ మొదలు వరకు ఉండి, ఆకర్ర మనకు కనబడే మొదలు వరకు గల దిమ్మ యొక్క స్థిరత్వము ను ఆ కర్రకు అందించుట జరుగును). స్థూలములో మనకు కనబడు అస్థిత్వము నకు ఆధారము లేక మూలము మహాపరనిర్వాణ లో ఉండును. మహాపరనిర్వాణ నుండి స్థూలము వరకు గల ఆధార క్రమమును పిల్లర్ లేక కాలమ్ అంటారు. ఇక్కడ మనము చెప్పుకొను యాంగిల్ కాలమ్ ను ఈ విధముగ అర్థము చేసుకోవాలి.

మనకు ఒక కిరణమును విడిగా చూడలేము. కిరణముల సముదాయమునే చూడ గలము. ఒక కిరణము చాల సూక్ష్మమైనది. ఈ కిరణము ప్రాణ వాహకము. అస్థిత్వ ప్రవాహమే ప్రాణము. కిరణములు అస్థిత్వ అనుసంధానములను మోసుకొని వచ్చును. అందువలన కిరణములు ప్రాణ ప్రదాయినులు. అది మూలములో ఏ అస్థిత్వముతో అనుసంధానమై ఉన్నదో అదే అస్థిత్వ అనుసంధానముతో స్థూలమువరకు వచ్చును. ఆ రెండింటి అనుసంధానముల మూలములు ప్రతి లెవెల్ నందు గలదు. ఈ యాంగిల్ మహాపరనిర్వాణ లో ప్రొలాంగ్ అయిన దానిని బట్టి దాని యొక్క రూప స్థితియొక్క కాల ప్రమాణము నిర్ధారింపబడి ఉండును. స్థూలముగ దాని "పిరియడ్ ఆఫ్ ఫిజికల్ ఎక్సిస్టెన్స్" అది మహాపరనిర్వాణ లో ఏర్పరచుకొను ఆవరణను బట్టి ఉండును. మహాపరనిర్వాణ లోని అస్థిత్వము ఇన్వల్యూషన్ ఇవల్యూషన్ లను బట్టి స్థూల అస్థిత్వము ప్రకాశిస్తూ ఉంటుంది.

మనము ఒక కోణము యొక్క క్రియా విధానమును పరిశీలిద్దాము. కోణము రెండు వేరు వేరు అస్థిత్వముల కలయిక అని అనుకున్నాము. ప్రతి అస్థిత్వమునకు నాలుగు లక్షణములు కలవని గతములో చెప్పుట జరిగినది. అవి 1. కాన్షస్‌నెస్ 2. ఎలక్ట్రిక్ 3. మాగ్నెటిక్ 4. జంప్‌కిల్. రెండు అస్థిత్వములు కలియుట వలన ఈ నాలుగు లక్షణములు ఆ రెండు అస్థిత్వముల కలగలుపు తనమునకు కూడా ఉంటవి. కానీ ఈ కలగలుపుదాని లక్షణములు అసలు వాటి అక్షణములకు సంబంధించినదిగా గాక వేరైనదిగా ఉంటుంది. అదే విధముగ ఒక గుంపు యొక్క లక్షణములు ఇంకొక విధముగ ఉంటవి. ఈ కలయికలలో గల మార్పులనే కెమికల్ ఛేంజ్ అంటారు. ఈ కెమికల్ ఛేంజ్ కి ఎలక్ట్రిక్, మాగ్నెటిక్ లక్షణములే కారణము. 1,2,3, లక్షణములతో అది తన క్రింది లెవెల్ కు గాని అదే లెవెల్ లోని మరియొక ప్రదేశమునకుగాని, ఇంకొక అస్థిత్వము వద్దకు గానీ, గెంత గలదు. ఈ గెంతే తనమునే జంప్‌కిల్ లక్షణము అంటారు. ఆ విధముగా ఒక అస్థిత్వము గానీ అనేక అస్థిత్వ



సముదాయము గానీ ఒక చోటినుండి ఇంకొక చోటికి గెంతగలుగుట వలననే ఒక లెవెల్ లోని జ్ఞానము ఇంకొ లెవెల్ కు అందుట లేదు. ఇట్లు గెంతుట వలన ఒక కటాఫ్ ఏర్పడుచున్నది. ఈ విధముగ గెంతుట వలన అనుసంధానమునకు అంతరాయము కలుగుచున్నది.

మనకు యాంగిల్ సెంటర్ గురించి మెర్చరీ కోర్సు నందు ఇవ్వబడినది. ఈ యాంగిల్ సెంటర్స్ గ్యాసియస్ ఫారమ్ లొ పింగళ నాడి యందు ఏర్పరచ బడినవి. పై లెవెల్ కుంచించుకొనుట వలన ఏర్పడిన పై లెవెల్ లోని ఫోర్సు ఈ యాంగిల్ సెంటర్స్ ద్వారా నెట్టబడును. ఈ ఫోర్సు గ్యాసియస్ ఫారమ్ లోని ఓజస్సు ను శుద్ధపరచి క్రింది లెవెల్ కు అందించుటకు యాంగిల్ సెంటర్స్ పని చేయును. ఈ విధానములో క్రింది లెవెల్ లో రకరకముల యాంగిల్స్ ఏర్పడును. అవి

1. లంబ కోణము  right angle

2. లఘు కోణము  angle

3. అధిక కోణము  abtuse angle

4. ఒక కర్వ్ ఒక లైన్ లతో ఏర్పడే కోణము 

5. రెండు కర్వ్‌లతో ఏర్పడే కోణము 

 into - ఎదురెదురు కోణములు సమానము

 plus అన్ని కోణములు సమానము. అన్నీ లంబకోణములే ఈ బొమ్మలో ఒక సర్కిల్ దానికి ఒక టాంజెంట్ ఉన్నవి.

ఈ టాంజెంట్ వల్ల అది రేడియస్ తో లంబ కోణమును చేయును. పరిధి తో ఆర్చి యాంగిల్ ను చేయును.

పైన ఓజస్సు గురించి చెప్పుట జరిగినది. ఈ ఓజస్సు జన్మ పరంపరలో మనమే అనేక అనుసంధానముల వలన మనలను మనము శు ద్ధిచేసుకొనుటలో ఏర్పడిన శుద్ధ ద్రవ్యరాశి. ఇది నూతన రూప నిర్మాణ క్రమములో ఆ రూపమునకు పుష్టిని ఇచ్చును. స్కలనము లొని బీజ పదార్థమును వ్యర్థపరచక మన శరీరములోనే ఇంకి పొవునట్లు చేసిన ఇది ఓజస్సుగా మారునని అంటారు.



ఈ బొమ్మలో చూపిన విధముగ ఒక పరిధిని ఒక టాంజెంట్ ఫోర్సు టచ్ చేయుట వలన ఆ టచ్ చేసిన ఫోర్సు యొక్క ప్రభావము ఆ పరిధి కేంద్రము పై ఉండి

ఆ ఫోర్సు ఆ కేంద్రము గుండా ఆ ఫోర్సు మార్గములోని ద్రవ్యరాశిని కేంద్రము గుండా ఆ లెవెల్ నుండి క్రింది లెవెల్ కు నెట్టుట జరుగును. అనగా ఆ లెవెల్ లోని బయటి ఫోర్సు ఒక లిమిట్ ను చొచ్చుకొని పోలేక పరిధిని తాకినంత మాత్రమున ఆ విధముగ జరుగును. అదేవిధముగ ఆ టాంజెంట్ టచ్ చేసిన స్థానము వద్ద పరిధి మీద గల వ్యాసాగ్రములతో ఒక లంబ కోణమును చేయును. అందువలన ఆ లంబ కోణములోని ద్రవ్యరాశిని ప్రభావింపజేసి ఆ ఫోర్సు ఫలితమును ఇవ్వగలుగుతుంది. ఇక్కడ ఒక సర్కిల్ అనగా ఒక సాధకుని ఒక లెవెల్ లోని లిమిట్ (హద్దు) టాంజెంట్ ఫోర్సు అనగా బయటి నుండి వచ్చిన ఒక థాట్ పవర్. ఒక బయటి థాట్ సాధకునిలో పైన చెప్పిన పద్ధతిలో పని చేయును. అనగా సాధకునిలో ఆయన గైడ్ యొక్క థాట్ అది టచ్ చేసిన లెవెల్ లో సరాసరి ఆ పరిధి లోని సగ భాగము పై పనిచేసి ఆ లెవెల్ లోని వత్తిడి కేంద్రమునుండి క్రింది లెవెల్ కు వచ్చి పని చేయును. అదే లెవెల్ లో ఉన్న సగము ద్రవ్యరాశి పై ప్రభావమును చూపును. ఈ విధానమును ఒక గైడ్ సాధకుని తలపై టచ్ చేయుట వలన



సాధకుని మహా పరనిర్వాణా లెవెల్ ను టచ్ చేసి నట్లు అగును. దానివలన అతని సిస్టమ్ లోని పై లెవెల్స్ అయిన యం.పి.యన్., పి.యన్., యన్ లెవెల్స్ లోని ద్రవ్య రాశికి వత్తిడి కలిగించి టెండర్ సిస్టమ్ లోని ద్రవ్యరాశిపై ప్రభావమును చూపును.

ఈ విధముగ చూపబడిన అనేక విధములయిన యాంగిల్స్ గురించి మన యోగములో ఇవ్వబడిన నామములలో కలదు.

**1. “క్విల్ హయ్యర్ యాంగిల్ క్వార్టర్స్”**

క్విల్ అనగా ఒక కోణ ప్రమాణము లోని ద్రవ్యరాశి. ఒక కోణము లోని రెండు రేఖలను ఎంత పొడిగించినను (ప్రొలాంగ్ చేసినను) ఆ కోణ ప్రమాణము మారదు. ఒక హయ్యర్ లెవెల్ లోని కోణము పొడగింపు ఎంత పొడిగించవలయునో అది తీసుకొను జన్మ కాలమును బట్టి ఉంటుంది. జన్మ కాలమును 360 డిగ్రీలు గా పరిగణించుటకు ఒక కోణ ప్రమాణమును ఎంత పొడిగించాలో అంత పొడిగించ బడుతుంది. హయ్యర్ లెవెల్ లోని ఒక కోణ ప్రమాణము ( ఒక డిగ్రీ) లోని ద్రవ్య రాశి ని “క్విల్ హయ్యర్ ” అంటారు. ఇది క్రింది లెవెల్ లో తను ఉన్న డిగ్రీనుండి క్వార్టర్ చేస్తూ (90 డిగ్రీల తరువాత)యాంగిల్ చేస్తూ క్రింది లెవెల్ కు ఆ ద్రవ్య రాశిని నెడుతుంది. ఈ విధముగ పైలెవెల్ నుండి అక్కడ కండెన్స్ అయిన ద్రవ్యరాశి ఈ నామము ద్వారా (ఈ ప్లానెటరీ బ్రీదాట్ ప్రిన్సిపుల్ ద్వారా క్రింది లెవెల్ కు నెట్టబడుతుంది. ఈ విధముగ ఒక రాశీ చక్రము లొ ఉన్న యాంగిల్ యొక్క మూతి (ఓపెనింగ్) ప్లానెటరీ ద్వారా వచ్చిన వత్తిడిని గ్రహిస్తుంది. ఆ వత్తిడిని ప్రక్కలకు పోనీయకుండా ఆ కోణము గోడలుగా నున్న లైన్లు (రేఖలు) ఆపి ఆ లెవెల్ లోని కేంద్ర స్థితి నుండి క్రింది లెవెల్ కు నెట్టుట జరుగును. ఆ విధముగ నెట్టబడిన ఆ కోణములోని ద్రవ్యరాశి క్రింది లెవెల్ లొ ఒక సర్కిల్ లో క్వార్టర్ భాగము ముందుకు నెట్టునట్లు చేయుట అనేది ఒక నిర్మాణ సూత్రము. ఇంత విపులముగ రూప నిర్మాణ సూత్రములను మన నూతనయోగము మాత్రమే చెప్పినది.

**2.Drowned for mental conscious initial seemb angle.**

**seemb = seem + be**

**seem = బయటకు కనబడెడి, నిజము కానిది**

**seem + be** = బయటకు కనబడుతూ రూపముగ నిజము కానిది గా ఉన్నటువంటి దానిని

గ్యాసియస్ స్టేట్ లోని మాస్ లిమిట్ ను ఒక సర్కిల్ గా తీసుకున్న దాని కేంద్రము నందు దానికి సంబంధించిన సత్య పదార్ధము ఉండి దానికి అక్కరలేని దానికంటే భిన్నమైన పదార్ధము ఆ సర్కిల్ లో పరిధి ప్రాంతములో ఉంటుంది. రూపనిర్మాణము కొరకు గ్యాసియస్ స్టేట్ లో ఏర్పరచబడిన యాంగిల్ అనే కేంద్రము ఆ గ్యాసియస్ స్టేట్ లొని అన్యపదార్ధమును తన క్రింది లెవెల్స్‌కు నెట్టుట లేక క్రింది లెవెల్స్ లోనికి అవి మునుగునట్లుగ చేయుట జరుగును. ఆ విధముగ మొదట (initial) గా మునుగునట్లుగ చేయబడిన రూప స్థితిగల ద్రవ్యరాశికి మానసిక గ్రాహ్యస్థితి ఇవ్వబడినదని పై నామము వలన తెలియబడుచున్నది. అనగా మొదట గా క్రిందికి నెట్టబడిన ద్రవ్యరాశి స్థూలము అవుతుంది. ఆ తరువాత వరుసగా నెట్టబడ్డ ద్రవ్యరాశి క్రమముగ సూక్ష్మ, మానసిక, బుద్ధిక్ లెవెల్స్‌గ కండెన్స్ అగును. మానసిక స్థితి వరకు రూప స్థితి ఉన్నది. ఆ రూప స్థితి వరకు కాన్షస్‌నెస్ ఉంటుంది. ఈ విధముగ యాంగిల్ అనేది గ్యాసియస్ ఫారమ్‌కు జీవ తత్వముతో కూడిన దేహ నిర్మాణమును ఇచ్చుటకు కారణమగుచున్నది.

**3.Commit for buddhic conscious state pressures angle.**

యాంగిల్ అనే సెంటర్స్ యొక్క వత్తిడుల (pressures) వలన బుద్ధిక్ లెవెల్ కు నెట్టబడిన అన్ని అస్థిత్వములకు కాన్షస్ (గ్రాహ్య సామర్ధ్యము)ను ఒప్పగించుట జరుగును అని పై నామము యొక్క అర్ధము. అనగా పై నామమును సాధనచేస్తూ యాంగిల్ సెంటర్స్ కు థాట్ పవర్ తో వత్తిడి కలిగించిన బుద్ధిక్ లెవెల్ లోని అన్ని అస్థిత్వములను కాన్షస్‌నెస్ అలవడునట్లుగా చేయుట సంభవమే. అందువలన మన బుద్ధిక్ యొక్క క్రియా విధానము స్థూల జ్ఞానమునకు తెలియ వీలు కలదు.

మిగతా . . . . . రాబోవు సంచికలో



## మిత్ర వాక్యములు

■ పుట్టుక యన నిదురించినది మేల్గాంచుటకు మొదలై ఉన్నది. మరణమనిన నిదుర వంటిది. వాస్తవముగ మనసు, యింద్రియములు, స్థూల శరీరము(ఇంద్రియ గోచరమగు ప్రాకృతిక శరీరము) మొదలగు (హద్దులకు లోబడియున్న) ఉపాధుల ఆదిమమైన(ప్రాచీనమైన) అజ్ఞానమనెడి కారణశరీరమును త్రోసివేయ చాలినచో నీది అయిన సత్య చలన ఆవరణ (ఈథరిక్ బాడీ) తో నిత్యత్వమును పొందెదవు.

■ భగవంతుడు లేడని నిరీశ్వరవాది చెప్పును. భగవంతుని యొక్క నాస్తికతను గుర్తెరుంగువాడె బ్రహ్మము.

■ శూన్య స్థలము(ఆకాశము) మాత్రమే నశింపులేని సత్యము అని శూన్యవాది చెప్పును. ఆ శూన్యమును హద్దులతో కూడిన ఆవరణగా మలిచిన అదియే సత్యమైన నిత్యమగును అని మన యోగము చెప్పుచున్నది.

■ మానసిక సిద్ధులు జ్ఞానికి అతని జ్ఞానమార్గమున ఆటంకములను కల్పింపజాలవు. ఆపేక్షకులకు మాత్రమే అవి పతన కారణములగును. అవి మాయాకల్పితములు. జ్ఞానముతో సరిపోల్చి చూచినచో సిద్ధులు ఎందుకును కొరగానివగును. సిద్ధులు కేవల స్వప్నతుల్యములు గాన అవి వర్జనీయములు. జ్ఞానియైన సాధకుడు వాటిని తననుండి బయటకు నెట్టివేయు ప్రయత్నములో కనబడు బాహ్యాలంకారములుగా గమనించును. మనయోగములో జరుగునదిదియే.

■ జిత్తులమారి తనము, మోసము, వంచన, చతురత, లోపల ఒక విధముగను బహిరంగమున మరియొక విధముగను వర్తించుట అను దుర్గుణములతో మెలగు మానసమును, హృదయమును కలిగియున్న సాధకునికి యాస్ట్రల్ సైట్ మొదలగు దివ్యదృష్టులకు దూరమై ఉండును.

■ కాంచనము, కామము, శిష్యులు, ఆశ్రమము, ప్రతిష్ట అను నీ ఐదును ఘోర శత్రువులు. ఈ పంచ చోరుల బారినుండి తప్పించుకొనిన

ఆధ్యాత్మిక అభివృద్ధి జరుగును. ఇవి ఎప్పుడు సాధకుని ఏ విధముగ నాశనముచేయునో గమనించుట కూడా కష్టము. జాగరూకుడవై మెలగుము.

■ ఈ విశ్వము ప్రేమతోనే సృష్టింపబడినది. యోచనలయందును కర్మాచరణముల యందును, ప్రతి వ్యక్తి కి గల స్వాతంత్ర్యము వలన వారి జీవితమును వారు ఆనందకరముగ ఉంచుకొందురు. ఒకరి కొకరు సహాయము చేసుకొనుట వలన ఒండొరులయెడ పవిత్ర ప్రేమను కలిగియుండుటవలనను అట్టి ఆనందమును పొందవచ్చును. పవిత్ర ప్రేమ ప్రభావము వలన మనుజ కోటియందు హెచ్చు తగ్గు లను బేధము లేకుండా సమముగ చేయవచ్చును. సర్వ సమన్వయమును వృద్ధిచేయవచ్చును. ప్రేమ శక్తిని మించినది మరియొకటి లేదు. భగవంతుడే ప్రేమ స్వరూపి. ఈ ప్రపంచమున ద్వేషించ దగ్గ వస్తువుగాని, అస్థిత్వము గానీ ఏదియును లేదు.

■ ఆత్మ సాక్షాత్కారమును గావించుకొనుటకుగాను, జిజ్ఞాసులకు (ఆపేక్షకులకు)ఆరు సంవత్సరములు ఆధ్యాత్మికపద్ధతులు బోధింపబడును. ఆరంభ సంవత్సరమున తమయందలి దుర్గుణములను పొగొట్టకొనుటకుగాను స్వలాభాపేక్షను పాటింపక పరులకు సేవ చేయవలయును. రెండవ సంవత్సరమున ఆసనసాధనలగావించి అందుత్తీర్ణులు కావలయును. (ఆసనశుద్ధిని సంపాదింపవలయును). తరువాతి రెండు సంవత్సరములలో వారి నాడీ వలయమును పరిశుభ్రపరచి మన స్థిరతను గలిగించవలయును. మిగిలిన రెండు సంవత్సరములలో చివరగా నిర్గుణోపాసనను సాధన చేయవలయును. ఈ నిర్గుణ ధ్యానముకే "వేదాంతిక్ నిధిధ్యాసన"యని పేరు.

■ కేవల గురుసాన్నిధ్యము వలననే (వారికి సమీపవర్తియైయుండుట చేతనే ఆపేక్షకుని మనోవృత్తి వికశించును. గురుదేవునితోడ కలిసి మెలసి ఉండునప్పుడు(వారి సముఖమునందుండునప్పుడు) ఆకర్షణశక్తి గల వారి ఆధ్యాత్మికావరణమువలన, ఆపేక్షకుడు ఎక్కువ ప్రయోజనమును పొందును. గురు సాన్నిధ్యము వలన ఎప్పటికప్పుడు అవసరమైన అనుసరణీయమైన సలహాల వలన నిత్యోన్నతిని పొందగలరు.



# M.T.A.Letters
## Letter No:11

. . . . గతసంచిక తరువాయి

11-15 P.M. **కుంభకోణం 13-6-1910**

**1/82/1 :** ఈవిషయము మీద దయతో, సుందరము కు గల ఇబ్బందిని గమనించి మాస్టరుగారి భార్య ఈ విషయములను గమనించునట్లు చేయుచున్నాను. ఏమైనప్పటికి నేను మీకు ఇచ్చిన ఈ గమనించే విభాగమును ప్రస్తుతమునకు రద్దు చేయు నిమిత్తం సిఫారసు చేయుచున్నాను. ఈ గమనించే విభాగములు కన్సొలేషన్స్ స్థానమునుండి అయస్కాంత(ఆకర్షణ) ప్రవాహముల వలనను, మీడియముల యొక్క బహుశా అవును లేక అయివుంటుంది అనే నమ్మకముల ద్వారా మాత్రమే ఉదయించును. మీడియమ్ యొక్క అంతర్జ్ఞానము వలన వీటిని మరల జ్ఞాపకము చేయుట, నేను వేటి గురించి అయితే ఆలోచించుచున్నానో ఆ నిర్మాణ సూత్రముల వైఖరి, వాటియొక్క లక్షింపబడిన అంశములను అనుసరించుటకు, వాటియొక్క సంబంధ సామ్యములను గుర్తించగల స్థితి ఉండవలయును. వీటియొక్క కర్తలు మానవులుగా నున్న ఇద్దరు - శిష్యుడు సుందరము, మాస్టరుగారు, మరియు ఆయన మీడియమ్స్ ఒకవైపు, మాస్టర్ ఒకవైపు. వీటిని తూచ తప్పక అనుసరించు విధేయులలో కర్మ యొక్క విధి విధానముల గుర్తులను బయటకు నెట్టుట గురించి తెలియ చేయుట అనేది మనస్సుకు తగులు భావములను గుర్తించగలుగుదురు. గత కర్మల జాడలు మనస్సుకు ఆలోచనల రూపములో తోచి అవి వాస్తవికమైన వాటితో విచారించి, వరుసగా చెప్పు విషయములను లెక్కించి, అభిప్రాయములను మనస్సులో ఉంచుకొని వాటి నిమిత్తం అప్పటి నమ్మకముల ప్రకారము ప్రతిఫలము నిమిత్తము దానముల నిచ్చినవాటి గుర్తులను గుర్తించగలరు. రాశీ చక్రము ద్వారా లిఖించబడిన వాటిని మోస పూరితముగా, యుక్తిచేత (దానములు, వ్రతములు మొదలగు వాటిచేత) తప్పించు కొను వాటి గురించి - అన్నిరకముల ప్రయత్నముల కలయిక, వాటి విషయ సూక్ష్మ స్థితుల సున్నిత కలయిక తెలుసుకొనదగినదిగ నున్నది.

అందు నిమిత్తం మీరందరు స్థూల సూక్ష్మ ఆవరణలలో వాటి గెంతులాటలను దర్శించి మీ యొక్క స్వల్ప శక్తి ద్వారా అవసరమైన విధముగా తగిన కారణములను గమనించి అవసరమైన భావములను పొంది వాటి నివారణ నిమిత్తం పనిచేయ గలందులకు అనుమతి నిచ్చుచున్నాను. మీనుండి వెలువడిన ఈ మాటలు ఆణిముత్యముల లాంటి విషయములు. ఇప్పుడు చెప్పిన భాగములు మీ ఫ్రండ్స్ సొసైటీ సాధకుల ఉన్నతికి పనికి వచ్చునవి కాన నాకు ఆనందముగ నున్నది. మీ సొసైటీ ఫ్రండ్స్ సొసైటీ అయినందువల్ల మీ సొసైటీ అతి సూక్ష్మ విషయములను కొంతవరకు నిష్పక్షపాతముగ అవగాహన చేసుకున్నది. ప్రపంచములోని ప్రజలందరకు, వారు చేసిన తప్పులను మీ ఫ్రండ్స్ సొసైటీ వద్ద ఒప్పుకొనుటకు అవసరమైన నమ్మకమును పుట్టించినది. నేను ఆ ఒప్పందమును రెండువైపుల ఒప్పుకొనవచ్చును లేక ఒప్పుకొనక పోవచ్చును, కానీ కొన్ని పరిస్థితులలో వారు సొసైటీని వదలి పోవుట గురించి నేను ఒప్పుకొనుచున్నాను. వారిలో చాలామంది భావములు దెబ్బతినును. వారు సొసైటీలోని వారికి నచ్చిన కొన్ని భావములను మాత్రమే ఎన్నుకొని మిగిలిన వాటిని నమ్మకుందురు.

**2/84/1 :** ఈ సొసైటీ నిష్పక్షపాతముగల గురు శిష్యులు ఇద్దరి మూలముననే నడుపబడుచున్నది. వారిద్దరు వేగముగ ప్రవేశింపగలిగిన, బయటికి నెట్టగలిగిన, బలముతో ముందుకు త్రోయగలిగిన, నష్టపరచగలిగిన సున్నిత సూక్ష్మ భాగములను కనుగొనగలరు. కాబట్టి వారు వాటిని విభజించి నిశ్చయపరచి, నష్టములను చేతనయినంత తగ్గించి సొసైటీని తగిన విధముగ నడిపించగలరు.

**3/85/1 : In Sweden and Norway, there is a vision which is going to Shiver out to the common indulged clays, as form the 13th of the Vaikasi to the 13th of the Audi should be dark as this has been selected from the finer portions. This should not be revealed out to the unknown and unsympathetic and unmannerly and inconsistently giving unreasonable and unviewed answers who are pretended themselves as highcourt judges.**

ఈ పేరాలో గల కొన్ని ముఖ్య పదముల వివరణ

Sweden : swe - den



swe = iron bar on which cooking vessels were hung

= ఇనుప ఖడ్డీకి వ్రేలాడదీసి ఉన్న వంట పాత్రలు

den = a private domestic room for pleasure

= సర్వ జన విషయము కాని ఆనందమునిచ్చు స్వదేశీయ స్థలము

Sweden : పక్వ పరచుటకు వ్రేలాడదీయబడిన సర్వ జన విషయము కాని, ఆనందమునిచ్చు స్వదేశీయ స్థలము

Norway : Nor - way

nor = short form of north

way = manner of life

Norway =ఉత్తర భాగమున ఉన్న లైఫ్ వేవ్ యొక్క రీతి లేక నడత

= మన పూర్తి సిస్టమ్ అనగా కాస్మాస్ లోని భాగము మరియు ఆ పైన గల అతి సూక్ష్మ భాగము ను పరిగణనలోకి తీసుకున్న ఉత్తర భాగము అన్న ఫైనర్ సిస్టమ్ సిస్టమ్ కు పైన ఉన్న ఇండివిడ్యువాలిటీ లోని అంశల 'రో' అని అనుకొనవలసి వస్తుంది. ఆ స్థితి లోని అంశల మార్గములో లైఫ్ వేవ్ పని చేయు రీతి. ( లేక Norway లోని తునకలు అనుట వలన ఒక ప్రవాహముగ నున్న లైఫ్ వేవ్ తునకలుగ తెల్లని కాంతి కిరణము 7 శాఖలుగ అగుట అనేది ఫైనర్ మరియు టెండర్ సిస్టమ్ లలోనే జరిగినది. అందువలన ఈ రెండు సిస్టమ్‌లలో ఉత్తర భాగము ఫైనర్ సిస్టమే అని అనుకొన వలయును.

vaikasi = va-i-ka-si

va = vae = a bay ; a creek = సముద్రపు శాఖ; జీవ నది యొక్క చిన్న శాఖ

i = individuality =స్వకీయమైన

ka = the spirit or soul in a person = ఆత్మ

si = see = a seat of authority = అధికార స్థానము

vaikasi = va-i-ka-si =స్వకీయ ఇండివిడ్యువాలిటీ నుండి నిరంతరము ప్రవించు జీవ నది లాంటి లైఫ్ వేవ్ యొక్క చిన్న శాఖ

audi = ఆది ; clays = ప్రజలు

Sweden మరియు Norway లలో ఒక దృశ్యభాగము ఉన్నది. అది తునకలు అయి సామాన్య మానవులలో వ్యాపకమును కలిగించుచు, ఇష్టానుసారముగా హద్దులు లేకుండా నడచుకొనుచున్నది. అది ఒక రూపముగ 13వ vaikasi గా ( ఒక ఇండివిద్యువాలిటీ యొక్క స్వకీయ అధికారముగల 13వ శాఖాత్మగా) 13 వ 'ఆది' వరకు అంధకారముగ నున్నది. అతి సున్నిత భాగములనుండి ఈ 13వ భాగముఎన్నుకొన బడినది. ఈ విషయమును, ఈ విషయము తెలియని వారికి, ఈ యోగము ద్వారా సహ ఆనుభూతి పొందని వారికి, మర్యాద లేనివారికి, పరస్పర విరుద్ధమైన భావములతో కారణ విరుద్ధముగ మాట్లాడువారికి (ఒక నిశ్చితాభిప్రాయము లేకుండా మాట్లాడువారికి) దృష్టాంతములు లేకుండా జవాబులు చెప్పువారికి, కపటముగ ప్రవర్తించు వారికి, వారే హైకోర్టు న్యాయమూర్తుల మాదిరిగా ఊహించుకొని నిర్ణయములను చేయువారికి ఈ విషయములను బహిరంగము చేయ రాదు.

(స్పెసిఫిక్ ఫ్యూర్ మొదలు నుండి 12 స్పెసిక్ ల ఆవరణ నుండి తప్పించుకొని వచ్చిన "మైర్ ఎస్కేప్" అనునది 13వది. ఇది ఇండివిడ్యువల్ స్పెసిఫిక్ యొక్క 13వ ఆంశ. ఇలాంటి అంశలు ఎన్నో కలసి విశ్వములో కిరణములై వెలుగులుగా మారినవి. ఇది 13 అన్‌మానిఫెస్టెడ్ లెవెల్స్ ను దాటి రూపమును తీసుకున్నది. అందువలన ఈ విశ్వమునకు వెనుక చీకటి అంధకారము ఉన్నది. ఈ విషయమును ఇంత వరకు ఎవ్వరూ నిర్ధారణ చేయలేదు. "పెంజీకటికవ్వల నెవ్వండు ఏకాకృతి వెలుంగు" అనుమాటలు అనుమానాస్పదములైనవి. యం.టి.వి. గారు ఆ విషయమును సంభోధిస్తూ అది వెలుగు కాదు అని చెప్పిరి. వెలుగుకు మూలము రెండు ఆత్మల కలయిక అని మేడమ్ బ్లైవెట్స్కీ అన్నారు. మాస్టరుగారు 'లైట్ ' కు క్రింది భాగమున ఎపితీలియల్ పైన ఉలాన్ లు ఉన్నవి అన్నారు. దీనినే జాగరీ లేక స్మాల్ జాగరీ అంటారు. ఈ విశ్వములోనే 'మాంగీ' ఏర్పడినది. ఇదియే ఆత్మల కలయిక తో కూడిన వెలుగు. అందువలన వెలుగుకు పూర్వము ఆత్మల విడివిడి తనమే ఉన్నది. మాస్టరుగారు చెప్పిన ఆత్మిక్ ప్రాణా అనగా వీటినుండి వచ్చు స్రవమే. మనయోగము ముఖ్యాంశము ఇదియే. ఇండివిద్యువాలిటీ



యొక్క ఈ 13వ అంశ విశ్వములో వ్రేలాడదీయబడిన ఆంశ. ఇది ఇండివిద్యువాలిటీని పక్వ పరచుటకు, పరిశుద్ధ పరచుటకు ఈ విధముగ ఏర్పరచబడినది. ఈ విషయమును అతి రహస్యముగ అందరికి అర్థమవని విధముగ తెలుపబడినది. అయినను మరల ఖచ్చితముగ ఎవరికి బడితే వారికి తెలుప వద్దని నిర్దేశించుట కూడా జరిగినది. మామూలుగా చూచిన ఈ విశ్వము ఒక ఎనర్జీ సోర్స్ నుండి మాత్రమే ఉద్భవించినట్లుగను అదియే ఈ పరిణామ క్రమ ఉన్నతికి మూలమనియు, దానినుండియే ప్రాణ శక్తి స్రవించుచున్నదనియు అందరకు తెలిసిన విషయము. కానీ మాస్టరుగారు ఆ ఎనర్జీకి మూలము ఇండివిద్యువల్ సోర్స్‌లు అనియు అవి పరబ్రహ్మము చే మలచబడుటయే ఈ విశ్వత్రైకాలిక అనియు అతి రహస్యముగ తెలుపుచున్నారు. మాస్టరుగారు ప్రవేశ పెట్టిన న్యూడైరెక్ట్ లైన్ ద్వారా గ్రహించు ప్రాణ శక్తి ప్రతి ఇండివిడ్యువల్ ను పరిపూర్ణ మానవునిగా మలచగలదనియు, ఈ విధానములో ఫ్రెండ్స్ సొసైటీ లో ప్రతి సభ్యుడు ఆ ప్రాణ శక్తి ని ఎన్నడూ లేని విధముగ సహ అనుభూతిని పొందవచ్చుననియు తెలియజేయుచున్నారు.)

**4/85/2 :** ఈ ప్రపంచములోని అందరికొరకు ఒకేసారి ఒక నెల రోజుల క్రితము ప్రపంచ ఆత్మిక్ ప్రాణ ను నిర్మాణము చేయుట జరిగినది. దాని ఉపదేశ మార్గములో నేను ఇప్పుడు మాట్లాడుచున్నాను. ఆర్.యల్. ఫామిలీ ఆలోచింపబడు విషయములు ప్రాపంచిక జీవిత విషయములలో క్షీణించునట్లు ముందుకు సాగుచున్నవి. ఏ లైఫ్ నయితే మనము ఆత్మ అని అంటామో అదే ఆత్మ తో నేను నాకు గల సందేహములను తీర్చుకొని వాటిని మరల తెలుసుకొనదగిన విధముగా ఉంచుట గురించి సంప్రదించితిని.

(ఈ పేరాలో గల కొన్ని ముఖ్య పదముల వివరణ

white goats: white is light from which seven colours emerge.

ఎనర్జీ ఫీల్డ్ ష్రింక్ అగుట వలన దానినుండి వెలుబడిన మూడు కాంతి ఆవరణలు (త్రిమూర్తులు) త్రిగుణములకు ప్రతీతి. అవి కాంతి ఆవరణలుగా వెలువడినవి. ఇవి ఆవిర్భవింపకముందు అది అంతయును ఒక అంధకారము. దానినుండి వెలువడినది కాంతి ఫారమ్.

white = కాంతి వలయము

goat = lust full = ప్రకాశవంతము.

మూడు కాంతివలయములు ప్రకాశముగ నున్నందున వాటిని ఆ విధముగ సంబోదన చేసిరి.

ఒక ఆవరణ హద్దుల లోని వేడిమిని కుంచించుట వలన 'బ్రైట్' , 'బ్రైట్' ను కుంచించుట వలన 'బ్లేజ్' ఏర్పడినది. అదేవిధముగ 'బ్లేజ్' నుండి 'బ్రైట్', బ్రైట్ నుండి వేడిమి వ్యాప్తి చెందును.

white heat అనగా ప్రతి మెటల్‌ను వేడి చేసిన కొలది దానినుండి రకరకముల రంగుల కాంతులు వెలువడును. వేడిమి ని పెంచగా పెంచగా ఒక స్థాయిలో వైట్ కాంతులు వెలువడును. దానిని వైట్ హీట్ అంటారు. అదేవిధముగ కాంతి ఒక చోటికి కేంద్రీకరించబడిన అది వైట్ బిందువుగ కనబడును. అదే విధముగ విశ్వము మొత్తము శక్తి స్వరూపముగ నున్నప్పుడు అది కుంచించుకొనుట వలన ఒక దాని నుండి ఒకటిగా ఏర్పడిన మూడు కాంతి కేంద్రములు వైట్ గా నున్నవి. అందువలన త్రిమూర్తి ఆవరణలను 'white goats' అని సంభోదించుట జరిగినది.)

మీరు వాళ్ళను (ఆర్.యల్. ఫామిలీని) తృప్తి పరచుటకు "వైట్ గోట్స్" ను సంప్రదించి ప్రయోజనమును కలుగ జేయుట, వాళ్ళు మాత్రమే ఈ ప్రపంచమును నడుపుతున్నట్లుగా ఉన్న మీ ఆలోచనకు నేను చింతించుచున్నాను. నేను ఈ ఉన్నత స్థానమునుండి నిశ్చయించుచున్నాను. యూనివర్స్ లోని ఏ భాగముల గురించి అయితే ఫ్రండ్స్ సొసైటీ అపనమ్మకము కనబరచుచున్నదో ఆ నమ్మకము ధృవపడి ఆ గోట్స్ ప్రభావము అంతమయి సొసైటీకి అనుకూలమయిన జయము సిద్ధించును.ప్రతి విషయమునందు జయము, ఇష్ట ఫలసిద్ధి కలుగునట్లుగా కోరుకొనుచున్నాను.

Pupil V.S.
For Master MTA

**4/87/1 :** మన ఫ్రండ్స్ సొసైటీలో ఈ విషయమును భద్రపరచవలసినది.



రహస్యముగ నుంచవలసినది.

**5/87/2 :** ఈ విషయములలో కొంత రహస్య కారణము ఉన్నది. దీనిని మీ మీడియములకు మాత్రమే ఉపయోగించవలసినది.

**6/87/3 :** ఇక మీదట వాళ్ళే పరిపాలించెదమని వాళ్ళకు వాళ్ళే తీర్మానించు కొనుచున్నారు. పరిపాలనా శక్తిని నిర్ణయించే అసాధ్యమైన విశేషమయిన, ప్రత్యేకమైనభాగము ఆరంభింపబడినది. అందువలన పాత విధానము గతమునుండి ఉన్నట్లే ఇంకనూ ఉండక నిలచి పోవును. (పాత విధానము ఉండదు)

(ఇక్కడ చెప్పబడిన ప్రత్యేక భాగము అనగా ఆత్మిక్ ప్రాణ ను అందించుట. ప్రస్తుతము కాస్మిక్ ప్రాణా నుండియే జీవులు పరిణామమును పొందుచున్నవి. ఈ విశ్వము **10th grade** విశ్వము. **100th grade** ఆవరణ కుంచించు కొనుట వలన **10th grade** విశ్వము ఏర్పడినది. ఈ **10th grade** విశ్వము మొత్తము ఒక మాంగీ అయి దానికి ఒక మాంగీ రూట్ (మూలము) ఉన్నది. దాని నుండి స్రవించునదియే కాస్మిక్ ప్రాణా. 100th grade లోని అత్మ ల నుండి ప్రాణమును అందించు నూతన విధనమును మాస్టరుగారు ఏర్పరచిరి.)

**7/87/4 :** అప్పుడు ప్రాణము ధర్మబద్ధముగా, శాస్త్రోక్తముగా, యదావిధిగా, కర్మ సిద్ధాంతము ప్రకారము అనుసరించుట మొదలిడును. పాత కర్మ పూర్తయినట్లయితే, వాళ్ళు సిస్టమ్ ను విశేషమయిన అనుకూలతతో, హితకరమైన విధానములతో, లక్ష్యములతో ఉన్నత పరచునప్పటికీ, స్వదేశీయ, స్వకీయ పరిపాలకులు ఆయా స్థానములలో పని చేసెదరు.

**8/87/5 :** ఆ విధమయిన ప్రయోజనమువలన వారు (ఫ్రండ్స్ సొసైటీ) నమ్మదగిన ఉపశమనము, తద్వారా నమ్మకముతో కూడిన ముద్రలను మనస్సుకు తగిలిన భావములను నేను ఇప్పుడు మీకు ఇచ్చినందున మీరు పొందగలరు.

Pupil M
For Master Special

మిగతా . . . . . రాబోవు సంచికలో

# మనయోగము- పారిభాషక పద వివరణ

# ఫోర్స్ - కారణము

. . . . గతసంచిక తరువాయి

ఈ ఫోర్స్‌లు రెండు రకములు.

A. తాకుతూ ఉన్న కారణములు

**1.** రాపిడి (ఫ్రిక్షన్) : చలనము వలన రాపిడి. రాపిడి వలన వేడిమి. వేడిమికూడా ఒక కారణముగ పనిచేయును. కొన్ని 'స్పాన్' లు తమంత తాము తమ చుట్టూ తాము తిరుగుచూ ఇతర 'స్పాన్' లను తాకుట వలన వాటి మధ్య రాపిడి రాపిడి వలన వేడిమి ఆ వేడిమి వలన జీవ పదార్థ సృష్టి జరిగినది.

**2.** బిగుమానము (టెన్షన్) : ఒక లిమిట్(సరిహద్దు) లోపల జరుగు క్రియావిధానములు ఆ సరిహద్దు బిగుతుగా (బ్రేక్ కాకుండా) ఉన్నంత వరకు జరుగును. సరిహద్దు బిగుతు దనము విడివడిన దానిలో జరుగు క్రియావిధానములు చెల్లాచెదరగును. ఈ బిగుమానముకూడా దానిలోపలి కార్యములకు కారణమమగును. మన సిస్టమ్‌లో ఎన్నో లెవెల్స్ కలవు. ప్రతి లెవెల్ లో ఒక రూప ఆవరణ, ఆ రూప ఆవరణకు ఒక సరిహద్దు, (స్థూల శరీరమునకు చర్మము వలె)ఉండును. ప్రతి సరిహద్దుకు తనదైన బిగుమానము ఉండును. ఈ సరిహద్దు బిగుమానము ఒక పర్మియబుల్ మెంబ్రేన్ గా పనిచేయును. దీని నుండి వేడిమి, ప్రాణము మెదలగు ఫోర్స్‌లు చొరబడుటకు వీలుగను, కొన్ని వ్యర్ధ పదార్థములను బయటకు నెట్టగలందులకు వీలుగను ఉండును. వృక్షమునకు గల ఆకులు లోని ఆకుపచ్చని పొర సూర్య రస్మిని గ్రహించినట్లుగను, మానవ శరీరముమీది చర్మము స్వేదను శరీరమునుండి బయటకు నెట్టి నట్లుగను, ప్రతి లెవెల్ లోని మెంబ్రేన్ ఆ ఆవరణలోని ప్రాణశక్తిని తనలోనికి గ్రహించు వీలుగ అది ఉండును. దాని ద్వారా తనలోని వ్యర్ధములను బయటికి త్రో చేయుటకు అవకాశము కలదు.



**3.** వత్తిడి లాంటి కారణము : ఒక లిమిట్ యొక్క వత్తిడి దానికంటే తక్కువ స్థాయి లిమిట్ మీద పడుట వలన కొన్ని కార్యములు జరుగును. ఈ కార్యములకు కారణము వత్తిడి అగును.

**4.** స్ప్రింగ్‌లాంటి కారణము : ఒకచో బిగియబడి మెలి పెట్టుట వలన స్ప్రింగ్ ఏర్పడును. ఈ స్ప్రింగ్ వలన వత్తిడి పెరుగుట మరల తగ్గుట జరుగు ప్రకియవలన క్రమ క్రియా విధానము లాంటి కాలచక్రము ఏర్పడును. కాలచక్రము ఎన్నోకార్యములకు కారణమగును.

పరబ్రహ్మమునుండి మొదలయిన కారణము మాన్ కుండలిని వరకు ఒక స్ప్రింగ్ లాంటి ఎటాచ్‌మెంట్ తోనే ఉన్నది. అది మన సిస్టమ్ లోని ప్రతి లెవెల్ లోని ఆంశను ఎల్లప్పుడూ టెన్షన్‌లోనే ఉంచి కావలసిన మార్పులను చేయుచునే ఉండును.

## దూరముగ నున్ననూ పనిచేయు కారణములు:

### 1. విద్యుదాకర్షణ లేక వికర్షణ (ఎలక్ట్రిక్ ఫోర్సు)

ప్రతి పదార్థము విద్యుత్వాహకమే. ఈ విద్యుత్ పాజిటివ్, నెగెటివ్ అని రెండు రకములు. ఈ రెండూ కూడా విడివిడగా నున్న ఫోర్సులు. ఇవి రెండూ సమపాళ్ళలో నున్న ఒకదానికొకటి నిరర్ధకము చేసుకొని మధ్యస్థముగ నుండును. ఈ విధముగా మధ్యస్థముగా నున్నదే పదార్థము. పదార్థములో మార్పు వచ్చిన ప్రతి సారీ ఈ ఎలక్ట్రిక్ బయటకు వచ్చి దాని ప్రభావమును చూపును. అదే విధముగా ఈ ఎలక్ట్రిక్ పదార్థములో మార్పు తెచ్చును. మనకు తెలిసిన విద్యుత్వాహకము కాని 'గ్లాస్' కూడా రాపిడి ద్వారా ఎలక్ట్రిఫై అగును. మాస్టరుగారు మన సిస్టమ్ లో బ్రీదింగ్ బోరింగ్ వల్ల సిస్టమ్ ను ఎలక్ట్రిఫై చేసి ఆ సిస్టమ్ లో కెమికల్ ఛేంజ్ వస్తుంది అని దానివల్ల ఆ సిస్టమ్ లోని అంశ ఎదిగి ఒదుగుతుందని " బ్రీదింగ్ బోరింగ్ కెమికల్ ఛేంజ్ ఎడ్జస్ట్‌మెంట్ " అను నామము ద్వారా తెలియజేసినారు.

శాస్త్రజ్ఞులు స్థూల ప్రపంచమును అందలి ద్రవ్యరాశిని స్థూలముగను సూక్ష్మముగను పరిశీలించి అనేక విధములుగ వాటిలోని రహస్యములను వెలుగులోనికి తెచ్చిరి.

శాస్త్రజ్ఞుల ప్రకారము ఒక యాటమ్ లో గల సబ్‌యటామిక్ పార్టికిల్స్ విద్యుత్ ప్రేరణతో నిండి ఉంటవి. వీటి ఆవరణను విద్యుదావరణ అంటారు. ఈ విద్యుదావరణ కొంత సామర్థ్యమును కలిగి ఉంటుంది. ఈ సామర్థ్యము అనేక కార్యములకు కారణమగును. అందువలన ఇది ఒక ఒక ఫోర్సు. మనకు తెలిసి ఈ సామర్థ్యము ఫాన్లు మొదలగు చలనములకు, వేడి ఉత్పత్తికి, కాంతి ఉత్పత్తికి, మొదలగు కార్యములు జరుగుటకు కారణమగుచున్నది.

కానీ మాస్టరుగారి ప్రకారము " మహాశూన్యము " అనేది ఒక ద్రవ్యరాశి. ఆ ద్రవ్యరాశి సూక్ష్మాతి సూక్ష్మము. మనము చూచు, అనుభవించుచున్న ద్రవ్యరాశి యొక్క సూక్ష్మాతి సూక్ష స్థితియే. మనయోగములో ఇది ఒక <u>postulate.</u> ఒకమూల సూత్రము. ఏ శాస్త్రమైనను కొన్ని సర్వ సమ్మత మూల సూత్రములను నిర్మాణము చేసుకొనును. ఇది లోక విరుద్ధము కాని విశ్లేషణకు నిలబడు మూల సూత్రము. అందువలన ఇది ఒక కన్వెన్షన్ అయినది. ఈ క్రింద గల మూల సూత్రములను ప్రతిపాదించుచున్నాను.

1.మహ సూక్ష్మము అయిన ద్రవ్యరాశిని మహా శూన్యము అనవచ్చును.

2.ఈ ద్రవ్యరాశి మొదట చలన రహితముగ నున్నది.

3.ఈ ద్రవ్యరాశి సర్వ శక్తివంతమైన పరబ్రహ్మము(ప్యూర్ స్పెసిఫిక్) చే చలనమును పొందిన ఒక లిమిట్ అయినది. అది ఆవిధముగ లిమిట్ గా చలనముతో ఉండుటయే జ్ఞానము. లిమిట్-ఇండివిడ్యువల్,అన్‌లిమిట్ -పరబ్రహ్మం

4.ఈ రెంటి మధ్య గల యాక్షన్, రియాక్షన్ ల మధ్య ఏర్పడ్డ కారణము పరబ్రహ్మము ఏర్పరచిన చలనము (జ్ఞానము) లక్ష్యమును చేరువరకు (నెరవేరువరకు) ఎంతో కొంత చలన రహిత మహాశూన్యము ఉంటునే **ఉంటుంది. ఆ లిమిట్ కేంద్రమున చలనరహిత శూన్యం ఉంటుంది.**

5.పరబ్రహ్మము యొక్క లక్ష్యము తన లాంటి తనతో సమానమైన అస్థిత్వములను తయారు చేయుట.

ఒక సంకల్పము నెరవేరుటకు కారణము ఏర్పడి ఆ కారణమునకు ఉప



సంకల్పములు వాటి ద్వారా మరల కారణములు ఏర్పడినట్లుగ పరబ్రహ్మము యొక్క మెదటి సంకల్పమునకు ఒక కారణము గా చలనము ఆ చలనమునకు ఒక లిమిట్ ఏర్పడుట జరిగినది. ఇది మొదటి కార్యము. ఈ మొదటి కార్యము కారణమై మిగిలిన ఉత్పత్తి జరిగినది. మొదటి కార్యము కారణముగ ఏర్పడ్డ కార్య కారణ పరంపరయే నిర్ణీత హద్దులలోని మహాశూన్యము అనే ద్రవ్యరాశికి ఏర్పడ్డ ఫోర్సులు(కారణములు).

పరబ్రహ్మము - మహాశూన్యము

పరబ్రహ్మము సంకల్పము

↓

మహా శూన్యములో ఒక ఆవరణను ఏర్పాటు చేయును.

↓

ఆ ఆవరణ లోని మహాశూన్యమనకు చలనము(జ్ఞానము)గల గ్రాహ్యస్థితి.

(ఇలాంటి మొదటి కారణము పరబ్రహ్మము ఆవరణలో ఏర్పడినవి.)

<u>consciousness</u> గ్రాహ్యస్థితి

↓

ఎలక్ట్రిక్ | మాగ్నెటిక్ | జంప్‌కిల్

మనము ఫోర్సుకు చెప్పుకున్న లక్షణము : కార్యము పూర్తి అయిన ఆ కారణము కూడా అంతమగును. ఈ పరబ్రహ్మముయొక్క సంకల్పము వలన ఏర్పడవలసిన కార్యము ఏదయితే ఉందో అది పూర్తి అయిన తరువాత ఆకారణముఅంతమగును. అంత దనుక ఆ కారణము ఏదోఒక రకముగ రూపాంతరము (మార్పు) చెందుతూ ఉంటునే ఉంటుంది. పరబ్రహ్మముయొక్క సంకల్పము ప్రకారము ప్రతి ఆదిని స్పెసిఫిక్ ప్యూర్ గా తీర్చిదిద్దే వరకు ఆ కారణము పనిచేస్తునే ఉంటుంది. ఆ పని అయిన తరువాత ఆ కారణము దానంతట అదే ఆగిపోతుంది. అనగా ఈ సృష్టి విధానములో హద్దులతో కూడిన పరిపూర్ణ దివ్య ఆవరణ ఏర్పడిన తరువాతనే పరబ్రహ్మమునుండి ఉత్పత్తి అయిన సంకల్పము అనే కారణము ఆగిపోవును. అంతవరకు అది పనిచేయుచునే ఉ

ండును. ఆ పరబ్రహ్మమే ఒక రూపమును తీసుకొని మాస్టరుగారిగా వచ్చినందున ఆయన కూడా అదే సంకల్పమును మరల తెలియచేస్తూ మిమ్మలను నాయంతటివారలనుగా చేసెదనని వాగ్దానము చేసిరి. అందుకు అవసరమైన నూతన నిర్మాణసూత్రములను మొదటి కారణమునకు అనుసంధానపరచిరి.

పైన చెప్పిన గ్రాహ్యాస్థితి, ఎలక్ట్రిక్, మాగ్నెటిక్, జంప్‌కిల్ ల సహాయముతోనే అనేక దశలను దాటి పదార్ధము అనే మనము చూచుచున్న ప్రస్తుతము ద్రవ్యరాశి ఏర్పడినది. ఈ గ్రాహ్యాస్థితి రెండు రకములు. ఈ గ్రహ్యాస్థితి ఒక అస్థిత్వమునకు పదార్ధము పరముగా నున్న దానిని కాన్షస్‌నెస్ అని రూప రహిత స్థితికి అంతరముగా నున్న దానిని కాన్షన్స్ అని అంటాము. ఇవి రెండూ కూడా అస్థిత్వమునకు ఆధారముగా నున్న కారణములే, అనగా ఫోర్సులే.

**మిగతా . . . . . రాబోవు సంచికలో**

**........IIIIIIIII...........**

గత సంచికలో ప్రింట్ మిస్టేక్స్ కొన్ని గమనించినాము. అందుకు చింతించుచున్నాము. వాటిని ఈ క్రింది విదంగా సరిచేసుకొనవలసినది.

**పేజ్ 42 :**

**తప్పు -** A-course : **L**ibaration independenced inner stucks chillness.

**ఒప్పు -** A-course : **L**ibaration independenced inner strucks chillness.

**పేజ్ 24 :**

తప్పు - " టు అక్కల్ట్ ప్రాణాయామ, బిందు, ధ్యాన, ధారణ, సుషుప్తి, నిషేధా కల్పాస్ టు వెండ్ ఆప్టిక్ ఆర్గన్స్ దెన్ గుడ్ డోమ్ ప్రొడక్షన్స్ బోన్స్ బోరింగ్ "

ఒప్పు - " టు అక్కల్ట్ ప్రాణాయామ, బిందు, ధ్యాన, ధారణ, సుషుప్తి, నిషేధ కల్పాస్ టు వెండ్ ఆప్టిక్ ఆర్గన్స్ దెన్ గుడ్ డోమ్ ప్రొడక్షన్స్ టు బోన్స్ బోరింగ్ "



# పరిప్రశ్నలు

# డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషాలు

పిడుగురాళ్ళ యోగా స్కూల్ లో డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ 29, 30, 31 తారీఖులలో ఘనంగా జరిగింది. షుమారు 85 మంది సాధక మిత్రులు వివిధ నగరముల నుండి విచ్చేసి పాల్గొనిరి. వారందరికి మా అభినందనలు తెలియచేయుచున్నాము. ఈ కాన్ఫరెన్స్‌లో మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు, డైనమో రెగ్యులేషన్స్, టెంపరరీ ఎడ్జస్ట్‌మెంట్స్, న్యూ ఇయర్ వెల్‌కమ్ లతో డిసెంబర్ 31 అర్ధరాత్రితో కాన్ఫరెన్స్ ముగిసినది.

ఈ కాన్ఫరెన్స్ కు విచ్చేసిన సాధకులు ఇష్టాగోష్టిగా కొన్ని ప్రశ్నలు వేయుట వాటికి సమాధానములు చెప్పుట జరిగినది. ఆ సారాంశమును ఈ క్రింద ఇచ్చుచున్నాము.

## మనయోగం మన కోసమేనా ఇతరులకు ఉపయోగ పడదా?

ఈ యోగం మొదలయింది జీవరాశుల కొసం. ఇది అందరి కోసమే. ఒక్కరి కోసం కాదు. కాకపోతే అర్హత పొందిన వారు మాత్రమే ఇందులోనికి వస్తారు. 10వ క్లాస్ పాసయితే ఇంటర్ మీడియేట్ లో చేరవచ్చు. అదే విధంగా గత జన్మలో ఒక స్ధాయికి చేరిన వారిని ఇక్కడకు చేర్చి శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ మాట యం.టి.ఎ. గారు అన్నదే.

ఎందుకంటే పరబ్రహ్మము భూమి మీదకు మాస్టర్ సి.వి.వి.గా జన్మ తీసుకొని వస్తే యంటి.ఎ. గారు సి.వి.వి. గారితో ఈ విధంగా అన్నారు. "నీ దగ్గిరకు ఇంతవరకు ప్రపంచములో ఉన్నతులు అని గుర్తించ బడిన వారినందరినీ నీ దగ్గిరకు చేర్చాను. వాళ్ళకు నీవు తర్ఫీదు ఇచ్చి ఈ యోగాన్ని ప్రతిష్టించవలసి ఉన్నది" అని మాస్టరుగారికి యం.టి.ఎ. గారు చెప్పారు. వారికి మాస్టరుగారు తర్ఫీదు ఇవ్వటము దేనికి. మిగిలిన వారిని ఆ మార్గములో వారు నడిపించుతారని. అందువలన ఇది అందరి కోసం. ఈ విధానము భూమిమీద కంటిన్యువస్‌గా ఉండవలసినది అని అర్ధమవుతుంది. ఒక్క మాస్టరుగారి నామము మాత్రమే జపించిన సరిపోవును అని మాస్టరుగారు గానీ, యంటి.ఎ. గారు గానీ తలపోసిన

ఇంత తర్ఫీదు ఇంత మందికి ఇవ్వవలసిన పని లేదు. ఇది అందరి కోసం కాబట్టే దీనిని ప్రపంచములో అందరిచేత చేయించవలయును గావున ఇక్కడ ఆయనతో కలిసి మరికొందరు సాధన విధానమును అనుసరించవలసి వచ్చినది.

ఇంతకుముందు చెప్పినట్లుగా ఇక్కడకు వచ్చిన వాళ్ళు ఈ యోగము చేసుకొను అర్హత ఉన్నవాళ్ళుగా మనము గుర్తించాలి. ఈ గుర్తింపునకు వారి ప్రాపంచిక విద్యార్హత కొలమానము కాదు. వారి పూర్వజన్మలో వారు ఆధ్యాత్మికముగ ఎదిగిన ఎదుగుదల ప్రమాణముగ వారిని ఈ యోగార్హులుగ చేసినది.

అయితే ఆ సాధన ఫలితం దృష్టం, అదృష్టం అని రెండు రకములు. దృష్టం అంటే తెలియబడేది. ఫలానా విషయం దీనికి కారణము అనేది అర్థమయిన అది దృష్టం. కారణము తెలియకుండా జరిగేదానిని అదృష్టం అంటారు. ఈ అదృష్టం అనేది కూడా మన గత జన్మలలోని సాధనా ఫలితమే, కానీ ఇది మనకు అర్థమగుట లేదు. అదృష్టం అనేది పరప్రమేయం వల్ల వచ్చి పడింది కాదు. అదే విధంగా గత జన్మలో ఆధ్యాత్మిక పురోగతి ఈ జన్మలో అదృష్ట పద్ధతిలో మనలను ఈ యోగములోనికి వచ్చునట్లు చేయును. ఈ ప్రపంచములో ఇప్పటిదాకా డెవెలప్ అయిన వాళ్ళు - ఏసు క్రీస్తు, గౌతమబుద్ధుడు, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు మొదలగు వారు - వీళ్ళు తెలియబడ్డవాళ్ళు మాత్రమే. ఇంకా తెలియబడని వాళ్ళు చాలామంది ఉంటారు. తెలియబడనివాళ్ళ లోపల ఆ ఆధ్యాత్మిక శక్తి దాగి ఉండి వారిని క్రమంగా ఈ యోగములోపలికి వచ్చునట్లు చేస్తుంది. ఈ లోకంచే గుర్తించబడిన వాళ్ళు గుర్తించబడనివాళ్ళు వారి వారి అంతర్గత అర్హతను బట్టి వారిని ఈ యోగములోనికి తీసుకొనుట జరుగును. ఎవరైతే ఈ యోగమే చేసుకునే స్థాయికి వచ్చారో వాళ్ళు అందరూ ఇక్కడికి వచ్చి వారి స్థాయినుంచి ఈ యోగమును ప్రారంభించుకొని పూర్తి చేసుకుంటారు. ఇది ఒక నిరంతరముగ కొనసాగు విధానము. మిగతా వారిని తక్కువగా చూడాల్సిన పనిలేదు. వారు కూడా ఎప్పటికో ఒకప్పటికి ఇందులోనికి రావలసినవారే. ఈ యోగమును ప్రచారములేకుండా రహస్యముగా చేసుకుంటున్నామంటే ఈ యోగము చేసుకునే స్థాయికి వచ్చిన వాళ్ళు ఏదోఒక విధంగా ఇక్కడికి ఆకర్షింప



బడతారు. అట్లు గాక మన ప్రోద్బలముతో వచ్చిన వాళ్ళు ఏదో చేరాము అన్నట్లుగ ఉంటారు తప్పితే వాళ్ళు ఇక్కడ చెప్పబడ్డ విధానము ననుసరింపలేరు. పైగా వాళ్ళు సిన్సియర్ గా యోగం చేసుకునేవాళ్ళకు ఇబ్బందికరంగా అవుతారు. వాళ్ళు ఈ జన్మలో ఈ యోగ సాధకులుగా ముద్ర వేయించుకుంటారు, ఆ తరువాతి జన్మలో శ్రద్ధగా చేసుకునేవారుగా ఉండేటటువంటి పరిస్థితులతో ఈ యోగములో చేరుతారు.

మాస్టరుగారి టైమ్ లో 750 మంది మీడియమ్స్ ఈ యోగములో చేరితే ఇప్పుడు ఈ యోగమును చేసుకునే సాధకులు కనీసము 10వేల మంది పైనే ఉంటారు. ఈ యోగమును చేసుకునేవారు ఎందుకని పెరిగారు. ఈ విధమైన అభివృద్ధి పైన చెప్పుకున్నట్లు సహజమే. ఇదే మాట యం.టి.ఎ.గారు "ప్రపంచం మొత్తం మీ వెంట బడుతుంది" అని అన్నారు. యం.టి.ఎ. గారు సొసైటీ సభ్యుల నుద్దేశించి ఆ మాట అన్నారు. కాబట్టి వీళ్ళు మార్గదర్శకులుగా ఉండవలసిన వారన్నమాట. మనము మార్గదర్శకులుగా ఉండాలంటే మనము మాస్టరుగారు ఇచ్చిన మార్గదర్శక దర్మములను నిక్కచ్చిగ అమలు జరుపు సాధకులుగా ఉండవలసి వస్తుంది. ఇవన్నీ ఆలోచించుకొని ప్రతి సాధకుడు తన జీవిత విధానమును ప్రతి వాళ్ళు అనుసరించదగినదిగా ఉండేటట్లుగా ఉండాలి. ఈ యోగము మనకే పరిమితము కాదు. ఇది జీవకోటిని ఉద్ధరించుటకు వచ్చిన మార్గము.

## మోక్షం అంటే ఏమిటి? అందరికీ ఒకేసారి వస్తుందా? లేక ఒకరి తరువాత ఒకరికి వేరు వేరుగా అందరికి మోక్షం వస్తుందా?

జీవులు - పరబ్రహ్మం ఈ సృష్టి అనాదిగా, అనాదులుగా ఆ విధంగానే ఉంటూ ఉన్నారు. అవి రెండూ ఆ విధంగానే కంటిన్యూ అవుతున్నవి. వీటికి ఎండ్ అనేది లేకుండా ఉండి దెవలప్మెంట్ చాల తక్కువగా ఉన్నందువల్లనే పరబ్రహ్మ జన్మ తీసుకొని నూతన మార్గాన్ని ప్రవేశపెట్టి జీవము ద్వారా వాటి మూలములకు వాటిని పరిశుద్ధత చేకూర్చటానికి ఈ యోగం ఏర్పరచినారు.

ఆ స్థితికి చేరిన తరువాత ఏంచేస్తారు వీళ్ళు అంటే మనము ఇక్కడ నుండి

ఊహించలేము. ఆ విషయము మన ఊహాకందని విషయము. నీళ్ళలో ఉన్న చేప నీళ్ళ లోని విషయములను మాత్రమే ఆలోచించగలదు. నీళ్ళ బయట ఉన్న మిగతా ప్రపంచం గురించి దానికి తెలియదు. నూతిలో కప్ప సామెత అదే కదా! అలాగే మనము కూడా విశ్వములో ఉన్నందువలన మనకు ఈ విశ్వం గురించే మనకు తెలుసు. అవతల ఎట్లా ఉంటుందో - ఏం వర్క్ ఉంటుందో మనకు తెలియదు.

అయితే ఏదో ఒక పర్పస్ మాత్రం ఖచ్చితంగా ఉండే ఉంటుంది. ఫైనల్‌గా మాస్టరుగారు అనుకున్న స్థితి ఒక ఇండివిడ్యువల్ కు వచ్చినప్పుడు, ఆ వచ్చిన ఇండివిడ్యువల్స్ కు ఒక లక్ష్య క్రియా విధానము ఏర్పరచబడే ఉంటుంది. ఆ విషయముల గురించి మాస్టరుగారు ఎక్కడా చెప్పిఉండలేదు. వేదములు, ఇతిహాసములు ఈ విషయమును ముచ్చటించవలసిన అవసరము వాటికి లేదు. వాటి లక్ష్యము ఆది లో లీనమగుట మాత్రమే. ఎవరికీ ఆ విషయములు అనుభవమునకు వచ్చినట్లుగ రికార్డు చేయబడి లేవు. ఒకళ్ళిద్దరు మాస్టరుగారు నిర్ణయించిన స్థాయికి ఎదిగి వారి చివరి క్షణములలో వారు చెప్పుటకు ప్రయత్నము చేసినను అది మనకు అర్ధము చేసుకొను స్థితి లో మనము ఉండము. మా గురువుగారు అపస్మారకముగ (సమధీ స్థితిలో) మహాశూన్యము లో ఉండి కొన్ని విషయములను చెప్పినను అవి మాకు అర్ధము కాలేదు. అప్పుడు వారి మాటలను రికార్డు చేయుట జరిగినది. కానీ ఆ రికార్డు చేసిన పుస్తకము ఆ రోజులలోనే కనుమరగయినది. అందువలన దాని గురించి వివరించలేము.

ఇంత గొప్ప ప్రాసెస్ ఒక ఇండివిడ్యువల్‌ను ఉద్ధరించుటకు జరుగుచున్నది అంటే దానికి ఏదో మనకు తెలియని పర్పస్ ఉండి ఉంటుంది. ఒక పిల్లవాడు పుట్టినప్పుడు వానికి ఏమీ తెలియదు. వాడు చిన్నప్పుడు ఆడుకోవటం వాడి లక్ష్యం. కానీ వాడు క్రమముగ పెరిగి పెద్దవాడయి ఒక గొప్ప స్థాయికి వచ్చునుగదా! కానీ వాడు ఆడు కొనునప్పుడు వాని లక్ష్యం ఆటలమీదనే ఉండును. అదే విధముగ మనకు మన లక్ష్యం మన ప్రస్తుత జీవితం మీద ఉన్నప్పటికీ మన మీద పెత్తనం వహించి మనలను నడుపుచున్న ఆ అతీత శక్తికి ఈ జీవులను ఏమి చేయాలి అనే అవగాహన ఉండే ఉంటుంది. ఒక బిల్డింగ్ కడుతున్నారు. ఆ బిల్డింగ్ కట్టే కూలి వానికి దానిని దేని కొరకు కడుచున్నది తెలియదు. ఆ బిల్డింగ్‌ను ఆ యజమాని ఏవిధంగా ఉపయోగించుకుంటాడో అతనికి అనవసరం. అతని పనల్లా తను చేయవలసిన పని చక్కగా చేసుకొనుట, అతని కూలి



అతనికి వచ్చుట వరకే అతని ఆలోచన ఉంటుంది.

అలాగే మనము కూడా నూతన శరీర నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనుచున్నాము. మనకు నూతన నిర్మాణ కార్యక్రమము వరకే అర్ధమవుతుంది, అయితే నూతన నిర్మాణము అవుతన్నదా! లేదా! నిజంగా మనకు డెవలప్‌మెంట్ వస్తున్నదా! లేదా! ఆ విషయములు అబ్జర్వేషన్ వరకే మనము చేయగలుగుతాము. అంతే గాని అబ్జర్వేషన్ లో ఆ పై విషయములు మనకు అవగాహనకు రావు. సామాన్యంగా రావు. నాకయితే తెలియదు. ఒకవేళ ఎవరికైనా తెలిసినా వాటిని ఇతరులు ఆమోదించే స్థితిలో ఉండరు. ఎందువలననంటే వాటికి నిజ నిరూపణ, నిర్ధారణ ఉండవు. అలాంటి వాటిని ఒప్పుకొనుటకు మన అహంకారము అడ్డము వస్తుంది.

ఆ ఫైనల్ ప్రోడక్ట్‌ను తయారు చేయుటకే ఈ సృష్టి ఏర్పడినది. ఈ సృష్టి విధానము జీవరాశిని మొత్తమును ఉద్ధరించుటకు వచ్చినది. ఈ సృష్టి అనేది ఫైనల్ ప్రోడక్ట్ ఏర్పడుటకు మధ్యలో ఏర్పడిన మధ్యంతర ప్రోడక్ట్ మాత్రమే. ఒక బిల్డింగ్ కట్టుటకు అనేక పదార్ధములను వాడుతాము. బిల్డింగ్ లో ఉండి దానిని అనుభవించేటప్పుడు మనము ఈ మధ్యంతర పదార్ధముల గురించి ఆలోచనే రాదు.

ఈ జగత్తు ఎందుకున్నదంటే ఇండివిడ్యువల్ ను పరిశుద్ధపరచుటకు మాత్రమే ఉన్నది. ఇండివిడ్యువల్ యొక్క క్లీనింగ్ అయిన తరువాత ఇది ఉండదు. మనము మొదట చెప్పుకున్నట్లుగ ఉన్నది రెండే ఒకటి పరబ్రహ్మము, రెండు జీవులు. ఈ రెంటి వల్ల ఏర్పడ వలసిన కార్యము జీవుల ద్వారా ఇండివిడ్యువల్ యొక్క పరిపూర్ణత, పరిశుద్ధత. ఈ కార్యము నిమిత్తము ఏర్పడిన అసలు కారణము మొదటిది. దీనిననుసరించి ఇతర అనేక పరిణామ ఉప కార్య, కారణములు ఏర్పడినవి. కార్య కారణ పరంపర లన్నియు తొలగిన తరువాత మొదటి కారణము అంతమగును. మనము ఫోర్సు గురించి వ్రాసుకున్నదాంట్లో ఎండ్ ప్రాడక్ట్ వచ్చిన తరువాత కారణము అంతమగును అని వ్రాసుకున్నాము. ఆ విధముగ దీనిని చూచిన కార్య కారణములలో కార్యము అయిన లక్ష్యము ఏర్పడిన తరువాత కార్య కారణముల వలన ఏర్పడిన జగత్తు అంతమగును.

మిగతా . . . . . రాబోవు సంచికలో

# గ్రంధ పరిచయము

## మాస్టరుగారి డైరీలు

**తృతీయ భాగము:** క్రిందటి సంచికలో మాస్టరుగారి డైరీలలో ద్వితీయ భాగము గురించి పరిచయము చేయుట జరిగినది. ఈ సంచికలో తృతీయ భాగము గురించి పరిచయము చేయుచున్నాము. మూడవ భాగములో

మాస్టరుగారి డైరీలు వాల్యూమ్-8 : పేజీ నెంబర్ 8నుండి 59 వరకు
మాస్టరుగారి డైరీలు వాల్యూమ్-9 : పేజీ నెంబర్ 63నుండి 133 వరకు
మాస్టరుగారి డైరీలు వాల్యూమ్-10 : పేజీ నెంబర్ 136నుండి 197 వరకు
మాస్టరుగారి డైరీలు వాల్యూమ్-11 : పేజీ నెంబర్ 200నుండి 284 వరకు

**వాల్యూమ్ 8 :**

4-12-1917 8వ పేజీ లో : సరయిన అవగాహన లేకుండా యోగం చేసుకుంటే ఎలాంటి అవలక్షణాలు వస్తవో చెప్పబడినది.

9వ పేజీలో : యోగం చేసుకోవటం వల్ల ఎవరైనా నీళ్ళ విరేచనాలు, వేడి వల్ల బాధపడుతున్నప్పుడు "కూల్డెన్ వేకింగ్ . . . 33 సార్లు చేసుకోవాలి, "మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్" మాత్రం చేయకూడదని ఉన్నది.

6-12-1917 నుండి యోగ పరమైన సూక్ష్మ విషయములు చాల చెప్పబడినాయి. ఇక్కడ సాధకునికి వచ్చు డెవలప్‌మెంట్ లలో గల దశల గురించి ఇవ్వబడినది.

1వ దశ : ఇది భూమి యొక్క మహాపరనిర్వాణ స్థాయి. ఇక్కడ కేవలము మాస్టరుగారి రూపము మాత్రమే కనిపించును. ఇక్కడ యాస్ట్రల్ కు మెంటల్ రూపాలను తయారు చేసే శక్తి ఉంటుంది. కానీ అరూపా స్థాయిలో యాస్ట్రల్ పనిచేయదు.

2వ దశ : ఈ దశలో కనిపించిన మాస్టరుగారి రూపం యెంతో దయతో యెంతో ప్రసన్నంగా ఆదేశాలు ఇస్తుంది. ఇది యం.టి.ఎ. పనిచేసే స్థాయి. మాస్టర్ రూపం తయారయ్యేది ఇక్కడే. హాఫ్ కఫ్ తయారయ్యే దశ ఇదియే. అది ఎట్లా తయారయ్యేది వివరించబడినది.

3వ దశ : ఈ దశ సృష్టి క్రమమున కంటే పైన ఉన్న దశ. ఇక్కడ ఎలాంటి



రూపము ఏర్పడకుండా ఉన్న విశాల ఆవరణ. ఈ ఆవరణ గుండా పైకి వెళ్ళాలి. ఇక్కడ ఎడమవైపుకు తిరగటం వల్ల అనగా సృష్టి వైపుకు దృష్టి మళ్ళటం వల్ల ఒక తెర కనిపించటం, ఆ తెరమీద ఈథరిక్ నీడ ప్రతిబింబించటం, అప్పుడు మాస్టరుగారి రూపం కనిపించి ఆదేశాలు ఇవ్వటం గురించి ఇవ్వబడినది.

4వ దశ : పైకి పోయే తరంగాల వలన ఈ దశకు చేరటం అక్కడ యం.టి.ఎ. అనే అక్షరాలు కనిపించటం జరిగింది.

12-12-1917 : కొందరికి కొంతకాలము శిక్షణలో ఉంచిన తరువాత పర్మిషన్ వచ్చిన తరువాతనే యినిషియేషన్ ఇవ్వటం జరిగినట్లుగా అర్ధమగుచున్నది.

13వ పేజీలో : రైలు ప్రయాణంలో ప్రాక్టీస్ చేసుకొనవచ్చుననియు, మరేయితర వాహన ప్రయాణములలో చేసుకొనరాదనియు కలదు.

14వ పేజీలో : భూమి ప్రకంపనముల వలన "క్యాబ్మిట్" అనే గ్రహం ఒకటి ఏర్పడినదనియు, ఇలాంటివి 7 గ్రహములు కలవనియు, వీటిలో 3కి మాత్రమే మాస్టరుగారు పేర్లు పెట్టిరనియు, మిగినిన నాలుగింటి పేర్లు ఇప్పటివరకు ఏర్పడిన శబ్దాలతో ఆ పేర్లు తయారు కావనియు చెప్పబడినది. ఈ క్యాబ్మిట్ ఈథరిక్ నుండి మానవ రూపం మౌల్డ్ కావటానికి ప్రధాన పాత్ర వహిస్తుంది. దీని వర్కింగ్ సక్రమంగా లేదు. వీటిని సరిదిద్దుటకు అవసరమైన స్క్వేర్ ప్రిన్సిపుల్స్‌ను మౌల్డ్ చేయవలసి ఉన్నది.

20వ పేజీలో : పీనియల్ గ్రంధి నుండి లెన్స్‌కు లెన్స్ నుండి పీనియల్ గ్రంధికి గొట్టంలాగా ఒక కనెక్షన్ అనే నూతన అమరిక గురించి చెప్పబడినది.

45వ పేజీలో : మానవ రూపంలో గల మూడు కోశాల గురించి ఇవ్వబడినది.

**వాల్యూమ్ 9 :**

68వ పేజీలో : హటాత్తుగా వచ్చే ఎటాక్ లను నివారించడానికి ఒక టెంపరరీ ఎడ్జస్ట్‌మెంట్ ఇవ్వబడినది. ( న్యూ మోడెల్ హెూమ్స్ ప్రొడక్ట్ లాక్స్ ఆఫ్ .......)

78వ పేజీలో షెయిన్ గురించిన వివరణ ఉన్నది.

84వ పేజీలో : కుండలినీ బోరింగ్ అనే మన యోగ విధానం ప్రకారం బోరింగ్ అపసవ్యంగా జరగాలి. పాత విధానం ప్రకారం సవ్యంగా జరగాలి. పాత విధానం డైరెక్ట్ సూచనలు గ్రహించుటకు అడ్డంకి.

కుండలినీ రిటార్షన్ లేకుండానే ఈథరిక్ పనిచేయటం అనే క్రొత్త విధానం నూతన సమాధి స్థితి.

**వాల్యూమ్ 10 :**

140వ పేజీ : డైరెక్ట్ లైన్ ప్రిన్సిపుల్స్ ప్రకారం జరిగే వర్కు యొక్క ప్రోగ్రెస్ గురించిన విషయాలకు మాత్రమే సమాధనాలు యివ్వబడతాయి అని యం.టి.ఎ.. గారు చెప్పటం జరిగింది.

189వ పేజీ : మన యోగ సాధకులు ప్రాణాయామ సాధన చేయకూడదు.

ఈ యోగ మార్గంలో అన్ని రంగాల అనుభవ జ్ఞానం వస్తుంది. అది మనం పొందే ప్రోగ్రెస్ మీద ఆధారపడి ఉంటుంది. ఈ యోగంలో డెవలప్‌మెంట్ నీవు కష్టించి పనిచేయటం (నీలో జరిగే తీవ్రమైన వర్కింగ్) మీద ఆధారపడి వుంటుంది.

నీవు గృహస్తుగా వున్న యోగివి. ఈ యోగంలో విరక్తి మార్గానికి తావులేదు. జ్ఞాన మార్గము, తపో మార్గము, యోగ మార్గము వీటిలో చెప్పబడిన వాటిని యీ మార్గములో యోగి అయిన వాడు అనుభవించాలి. (ఇంకొక విధంగా - ఏవి అనుభవయోగ్యమైనవిగా జ్ఞాన, తపో, యోగ మార్గలలో నిర్దేశించబడినవో, వాటిని ఆమార్గాలను అనుసరించే వాళ్ళు వాటిని అనుభవించలేక పోవచ్చు కానీ యీ యోగ మార్గములో యోగి అయినవాడు మాత్రమే వాటిని అనుభవించగలడు.)

**వాల్యూమ్ 11 :**

204 : ప్రాణ ధారకు సమానంగా ఉండేలా, మాస్టర్స్ ఎడ్జస్ట్ మెంట్స్, సిస్టమ్ లోపల, ఆరా ఏర్పడటం కోసం యివ్వబడినాయి. మాస్టరుగారు చెప్పే ప్రతి ఒక్క మాటను సత్యానికి ప్రమాణంగానే తీసుకోవాలి.

మొత్తం పేజీలు 284. మొదటి ముద్రణ - 1997 .అనువాదకులు - శ్రీ కటకం సాంబశివరావు. ప్రచురణ: భక్తి రహిత తారక రాజయోగ సమాచార కేంద్రము. పుస్తక ప్రాప్తి స్థానము : జె.నారాయణమూర్తి, 9849522671, పిడుగురాళ్ళ యోగా స్కూల్, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా. వెల : రూ.100/-

పరిచయ కర్త : అక్కిరాజు అచ్యుత రామశర్మ



## స్మృత్యంజలి

మాస్టర్ సి.వి.వి. నూతన యోగ మార్గమున మాస్టర్ ఎం.యస్. గారి చిట్టచివరి ప్రియ శిష్యురాలు, 76 సంవత్సరములనుండి సత్యయోగమును అనుష్టానము చేయుచున్న శ్రీమతి దామరాజు సత్యవతి గారు తన 94 వ ఏట మాస్టరుగారి ఆజ్ఞపై తదుపరి తన యోగాభ్యాసమును, పరమ గురువులు మాస్టర్ సి.వి.వి. గారి ప్రత్యక్ష సన్నిధానమున కొనసాగించుటకై తేది: 25-12-2012 జయవారం ఉదయం 11-40 ని॥ లకు కరీంనగరునందు స్థూల దేహ విసర్జన చేసి పరమ గురు సన్నిధికి చేరిరి.

దామరాజు వెంకటహనుమంతరావు గారి తల్లి సత్యవతి

దామరాజు సత్యవతి గారు నూతన యోగ సాధకులకు సుపరిచితులైన దామరాజు వెంకట హనుమంతరావుగారి తల్లి. 1937వ సం॥ లో మాస్టర్ యం.యన్ గారి వద్ద ఒంగోలు లో మాస్టర్ యోగ ప్రవేశం చేసి ఉన్నారు. నాటి నుండి చివరివరకు కడు శ్రద్ధా భక్తులతో యోగాభ్యాసం చేస్తూ అన్యదైవ చింతనెరుగక 2012 డిసెంబర్ 25 వ తేదీన ఆమె చిన్నకుమారుని స్వగృహంలో ప్రశాంత ఏకాంత సమయ మేర్పరచుకొని పరమ గురువుల సన్నిధికి చేరుకున్నారని తెలియజేయుటకు విచారించుచున్నాము

# సత్యయోగంలో సత్యవతి

ఒంగోలు మాస్టరుగారి శిష్యులలో ప్రథములు శ్రీ మారెళ్ళ ఆదినారాయణ గారు. యం.యన్.గారి చిట్టచివరి శిష్యురాలు శ్రీమతి దామరాజు సత్యవతి గారు. మారెళ్ళ ఆదినారాయణ గారి కుమారులు శ్రీ మారెళ్ళ బసవశేషగిరి రావు గారు(మాస్టర్ యం.బి.యస్.) పిడుగురాళ్ళ లో మాస్టరుగారి యోగ స్కూలు ను నడుపుట, శ్రీమతి దామరాజు సత్యవతి గారి కుమారుడు శ్రీ దామరాజు వెంకట హనుమంతరావుగారు మాస్టర్ సి.వి.వి. యోగ క్షేత్రమును వరంగల్ నందు నడుపుట, ఇవి రెండూ వాటిని మొదలు పెట్టినప్పటినుండి నిరంతరముగ యోగ లక్ష్యము కొరకు పాటుపడుట, అదియునూ గాక ఈ రెండు స్థానములలోనే మాస్టరుగారి పాదుకలు ఉండుటలలో కొంత రహస్యము ఏదయినా దాగి ఉన్నదా అని పించుచున్నది. దీనిలోని ఆంతర్యము కాలాంతరమున తెలియగలదేమో వేచి చూద్దాం.

దామరాజు సత్యవతి గారు 1919 సం॥ జూన్ మాసం (జ్యేష్టమాసం) లో నాటి నైజాం రాష్ట్రంలోని మొగులూరు గ్రామం (నేడది కృష్ణా జిల్లా) లో కీ.శే.మాదిరాజు ఆనందరావు దంపతులకు ద్వితీయ పుష్పంగా జన్మించిరి. తన 8వ ఏట అనగా 1927లో గుంటూరు జిల్లా అమరావతి దేవాలయంలో దామరాజు వెంకట చలపతిరావు గారితో వివాహం జరిగింది. చలపతిరావు జన్మించిన మూడవ మాసంలో తన కన్న తల్లిని, తండ్రిని ఒకే దినము పోగొట్టుకొన్నారు (తిథులు వేరు). వీరికి నలుగురు జ్యేష్ట సోదరులు, ఒక అక్కగారు ఉన్నారు. తల్లిదండ్రులు లేని వీరు వీరి మేనత్తల పర్యవేక్షణలో పెరుగుతుండేవారు. గుంటూరు హిందూహైస్కూలులో చలపతిరావు మెట్రిక్యులేషన్ పూర్తయిన పిదప గుంటూరులోనే టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్ నడిపిస్తుండగా మద్రాస్ వెళ్ళి అక్కడ మెడిసిన్ చదువుచుండగా సత్యవతి తో వివాహం జరిగింది. ఆ పిదప గుంటూరు మున్సిపల్ హాస్పిటల్ లో డాక్టరుగా ఉద్యోగం. పెద్దఅన్నగారైన శ్రీ దామరాజు పుండరీకాక్షుడు, అడ్వకేటు గారింట్లోనే అన్నదమ్ములందరూ వుండేవారు. 1933లో గుంటూరుకు సత్యవతిగారు కాపురానికి వచ్చారు. అప్పుడు వారి వయస్సు 14 సం॥రాలు.

బావగారైన శ్రీ పుండరీకాక్షుడు గారింట్లో గదులు శుభ్రం చేస్తున్న సత్యవతి గారికి బావగారి గదిలో గోడకు తగిలించి ఉన్న మాస్టరు సి.వి.వి. గారి ఫోటో



మొట్టమొదటిగా కన్పించింది. స్వామి తేజస్సుకు ఆశ్చర్యపడింది. ఈఫోటో ఎవరిదని పెద్ద తోడికోడలు చిదానందమ్మ గార్ని అడిగింది. నాకూ తెలియదు. ఆయన మీ బావగార్కి మద్రాసులో స్నేహితుడని చెప్పారు మీబావగారంది. ఆ తరువాత ఈ ప్రస్తావన ఎన్నడూ రాలేదాయింట్లో.

కాలం గడుస్తున్నది. దేశంలో ఎన్నో రాజకీయ మార్పులు. ఫలితంగా గుంటూరు మున్సిపల్ ఎన్నికల్లో ఇప్పుడున్న ఛైర్మన్ అతని వర్గం పడిపోయింది. మరోవర్గం అధికారంలోకి వచ్చి క్రొత్త ఛైర్మన్‌పదవికి వచ్చాడు. వచ్చీరావడంతోనే పాతఛైర్మన్ (నడింపల్లిగారు) నియమించిన వారినందరిని తొలగించి క్రొత్తవారిని ఆయాఉద్యోగాలలో నియామకం జరిగిపోయింది. ఈ మార్పులలో చలపతిరావుగారి ఉద్యోగం వూడిపోయింది. తర్వాత పెద్దల సలహాపై మంగళగిరిలో(గుంటూరుజిల్లా) ప్రయివేట్ వైద్యునిగా ప్రాక్టీస్ పెట్టారు. కొద్ది రోజుల్లో కాపురం కూడా మంగళగిరికి మార్చారు. మంగళగిరి కన్యకాపరమేశ్వరి సత్రంవారి రామమందిరంలో చలపతిరావుగారి హాస్పిటల్, ఆ ప్రక్కన మూడిండ్ల తరువాత ఉన్న ఎత్తరుగుల ఇంట్లో కాపురం ఉండేది. మంగళగిరిలో కాపురం పెట్టిన రెండు మూడు సంవత్సరాల తర్వాత శ్రీ మారెళ్ళ ఆంజనేయులుగారు ప్రభుత్వోద్యోగిగా (సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ హెడ్‌క్లర్క్) బదిలీపై మంగళగిరి వచ్చి చలపతిరావుగారుంటున్న ప్రక్కఇంట్లో కాపురం దిగారు.

ప్రక్కింట్లోకి ఆంజనేయులు గారి కుటుంబం వచ్చిన క్రొత్తరోజుల్లో ఒకరోజు సత్యవతిగారు ఒకనాటి ఉదయం ఇంటిముందు వాకిలి చిమ్మి నీళ్ళుచల్లి ముగ్గు వేస్తున్న సమయంలో ప్రక్కింటి ఆంజనేయులుగారు సత్యవతిని చూచి ఆశ్చర్య చకితులై వెంటనే ఇంట్లోకి వెళ్ళి తన భార్య హనుమాయమ్మగారితో ఇలా అన్నారు ఆంజనేయులుగారు."ప్రక్కింటి డాక్టరుగారి భార్య అచ్చం మన లలితలాగే వుంది నీవు చూచావా!" ఆంజనేయులు హనుమాయమ్మల కుమార్తె లలిత. కొన్నాళ్ళ క్రితం నెల్లూరులో ఉండగా చనిపోయింది.

ఆంజనేయులుగారి భార్య హనుమాయమ్మగారు ఆ వెంటనే డాక్టరుగారి ఇంటికి వెళ్ళి సత్యవతిని చూచింది. ఆ నాటినుండి వారిరువురూ సన్నిహితులైపోయారు. ఒకరింటికి ఒకరు వస్తూ పోతూ ఉండేవారు. ఈ క్రమంలో

ఒకసారి ఆంజనేయులు గారి ఇంట్లో మాస్టర్ గారి ఫోటో చూచి ఆశ్చర్యపోయింది సత్యవతి. ఈ ఫోటో గుంటూరులో మా పెదబావగారింట్లో కూడా వుంది. మద్రాసులో వారు మా పెదబావగారి స్నేహితులట. అన్నయ్యగారికి కూడా వీరు తెల్సా? అంటూ అమాయకంగా అడిగిందట హనుమాయమ్మగార్ని సత్యవతి. అంతట హనుమాయమ్మగారిలా అన్నారు.

"బహుశా మీ బావగారు కూడా మేం చేస్తున్న యోగం చేస్తూ ఉండి ఉండవచ్చు. ఈ ఫోటోలోని వ్యక్తి మహాపురుషులు. పెద్ద యోగులు. వారిది అరవ దేశంలోని కుంభకోణం. మన తెలుగు కుటుంబీకులే. వారు ప్రవచించిన యోగమే మేమందరం చేస్తున్నది......"

మా అక్కయ్య (తోడికోడలు) యివేమీ చెప్పలేదే! . . . .

బహుశా ఆమెకు కూడా యివేమీ తెలియకపోవచ్చు.

"శ్రద్ధగా యీ యోగాభ్యాసం చేసేవాళ్ళు ఎవరైనా తాము చేస్తున్న ఈ యోగం గురించిగానీ, ఈ యోగ దాత గురువుగార్ని గురించిగానీ ఏ సాధకుడు బహిర్గతం చేయవద్దని పరమ గురువు గారి సూచన. బహుశా అందుకే మీ బావగారు తాను చేస్తున్న యోగం గురించిగానీ, ఈ ఫోటోలో వున్నవార్ని గురించిగానీ కనీసం తోడ కోడలికి కూడా చెప్పక పోవచ్చు .అందుకే ఆమె అలా అని వుంటుంది నీతో " అంది హనుమాయమ్మ గారు.

ఆంజనేయులుగారింట్లో వున్న మాస్టరుగారి ఫోటోలో బాదం ఆకారంలో మాస్టర్ సి.వి.వి. గారి ఫోటో, దాని క్రింద కుడివైపున చిన్నగా మరో ఫోటో వుడటం చూచిన సత్యవతి గారు ఈ చిన్న ఫోటోలో వున్నదెవరు? అని ప్రశ్నించింది. వీరు మా ప్రత్యక్ష గురువులు. మైనంపాటి నరసింహంగారు. వీరు ఒంగోలులో ప్లీడరుగా వున్నారు. ఇప్పటికీ ఒంగోలులో ఉన్నారు. "చిన్న మాస్టరుగారు" అని వీరిని పిల్చుకుంటాము. లేదా ఒంగోలు మాస్టరుగారు" అని పిలుచుకుంటాము. పెద్ద మాస్టరుగారిని "కుంభకోణం మాస్టరుగారు" అని పిలుస్తాము చెప్పింది హనుమాయమ్మగారు.

మిగతా . . . . . రాబోవు సంచికలో

వ్రాసినది శ్రీ దామరాజు వెంకట హనుమంతరావు

వరంగల్ .



# ఒంగోలు సాధక మిత్రుల విన్నపం

1927 నుండి 1940 వరకు ఒంగోలులో యోగ సమావేశములు జరిగిన ఒంగోలు మాస్టరుగారు (యం.యన్.) ఉన్న ఇంటి ప్రాంగణములో, ప్రస్తుతము ఉన్న "గోల్డ్ సిల్వర్ & డైమండ్ మర్చంట్స్ ఎసోసియేషన్" వారి సహకారంతో ఒంగోలు, ఒంగోలు పరిసర ప్రాంత సాధక మిత్రులు నూతన ఉత్సాహముతో 2012 డిసెంబరు 30, 31, తేదీలలో కాన్ఫరెన్స్ పెట్టుకొనిరి. శ్రీయుతులు కొత్త సుబ్బారావుగారు(చినకాకాని), ఆర్.యస్.పి.శాస్త్రి గార్ల ఆధ్వర్యమున సమావేశము దిగ్విజయముగ జరిగినది. ఈ సమావేశము "ఒంగోలు సత్యయోగ సాధక మండలి" ని ఏర్పాటుచేయుట జరిగినది. ఈ సమావేశమునకు షుమారు 200 మంది సాధకులు పాల్గొనిరి. పాల్గొనిన వారందరకు మా కృతజ్ఞతలు తెలియచేయుచున్నాము. ఆ సమావేశములొ మెదటి రోజున ఒక బృహత్తర ఆలోచన మొలకెత్తి అది రెండవ రోజునకు విస్తృతమై రూఢియైనది. అది ఏమనగా

మాస్టర్ యం.యన్. గారి గురించి తెలియని మన యోగ సాధకులు ఉండరనుట అతిశయోక్తి కాదు. మాస్టర్ సి.వి.వి. గారు కుంభకోణములో నడిపిన విధముగ, ఒంగోలు మాస్టరుగారు ఒంగోలు లో మన యోగ సాధనా విధానమును నడిపిరి. 1927 నుండి 1940 వరకు ఒంగోలు మాస్టరుగారి ఇంటియందే కాన్ఫరెన్స్‌లు జరిగినవి. ఒంగోలు మాస్టరుగారు ఒక ఋషి తత్వముతో వారి ఇంటిని యోగాశ్రమముగా చేసుకొని వారి ఇంటియందు యోగా కాన్ఫరెన్స్‌లు నడిపిరి. కుంభకోణము లో మాస్టరుగారు ఉండగా సమావేశములు జరిపిన వారి ఇంటి యందు, అప్పటి యోగా స్కూలునందు కూడా ఇప్పటికినీ మన యోగా సమావేశములు జరుపుకొనుట జరుగుచున్నది. ఒంగోలు మాస్టరుగారు ఏర్పరచిన పిడుగురాళ్ళ యోగా స్కూలు 1940 నుండి ఇప్పటి వరకు వారి లక్ష్యమునకు అనుగుణంగా కార్యక్రమములను నిర్వహించుట జరుగుచునే ఉన్నది. కానీ ఒంగోలు మాస్టరుగారు ఉండగా యోగా కాన్ఫరెన్స్‌లు నిర్వహించిన స్థలములో మాత్రము ఆయన తరువాత కాన్ఫరెన్స్‌లు జరుగక పోవుట సాధకులకు తీరని లోటుగ కనబడుచున్నది. ఆ స్థలము అన్యాక్రాంత మయినది. ఆ స్థలములో

ప్రస్తుతము "గోల్డ్ సిల్వర్ & డైమండ్ మర్చంట్స్ ఎసోసియేషన్" ఒంగోలు వారి కల్యాణమండపము ఏర్పాటయినది. వారి సహకారముతో గత కొన్ని సంవత్సరములుగా మాస్టర్ యం.యస్. గారి వర్ధంతి సందర్భముగ యోగ సమావేశములు ప్రతి మార్చి 11వ తేదీన ఈ కల్యాణమండపములో శ్రీ దామరాజు హనుమంతరావు గారి ఆధ్వర్యములో జరుపుకొనుచున్నాము. ఆ విధముగ సంవత్సరములో ఒక్కరోజు మాత్రమే జరుపుకొనుట తృప్తి నిచ్చుట లేదు. ఆ మహనీయుని మనము సక్రమముగ గుర్తించలేదనే వెలితి కనబడుచున్నది.

ఈ ప్రస్తుత సమావేశములో పాల్గొనిన సాధకుల అనుభూతులు వారు మరువరానివిగా ఉన్నవి. దానికి కారణము ఆ స్థలము గతములో ఈ సృష్టిలో నూతన పరిణామ ప్రణాళికకు అంతరాయములేకుండా ఒక నూతన విధానమును కొనసాగించిన క్షేత్రము ఆ స్థలము అయి ఉండుటయే కారణముగా తోచుచున్నది.

అందువలన అక్కడ చేరిన కొందరు సాధకులకు ఆ క్షేత్రములో మనయోగము యొక్క సాధన కొనసాగిన లోక కల్యాణమునకు అవసర ప్రోత్సాహము ద్విగుణీకృతమగునని ఒక అభినందనీయ ఆలోచన వచ్చినది. దానిని మిత్రులతో చర్చించుట జరిగినది. మిత్రుల ప్రోత్సాహము వారి ఆలోచనకు బలము నిచ్చినది. ఆ విధంగా రేఖామాత్ర ఇచ్చు సాధకుల హృదయాలలో మహా వృక్షమైనది. ఆ చోటును తిరిగి యోగాలయంగా చూడాలని, ఆ ఋషి రుణం కొంతైనా ఈ విధంగా తీర్చుకోవాలని కోరుకొనుచున్నారు.

ఆ చోటు లో ఇప్పుడు ఒక కల్యాణమండపము ఉన్నది. అది ఉదారులు, ఆస్తికులు అయిన ఆర్య వైశ్యుల ఏలుబడిలో ఉన్నది. మనమందరము కలిసి మన మహదాశయమును, దాని విశిష్టతను వారికి తెలిజేద్దాం. ఈ నిస్వార్ధ ఆదర్శ ఆకాంక్ష వెనుక ఉన్న లోక కల్యాణ విశిష్టతను వారికి వివరిస్తూ మహజర్లు పంపుదాం. ఆ స్థలమును తిరిగి సాధకులకు ఇవ్వమని వేడుకుందాం.

ఒంగోలు మాస్టరుగారు శరీరాన్ని చాలించి 72 సంవత్సరములు అయినను, ఒంగోలు మాస్టరుగారు తపించి, ధ్యానించి, ఏర్పరచిన రాజయోగ మార్గము, న్యూ డైరెక్ట్ లైన్ వర్కింగ్, సత్య యోగ గంగా పాతము ఈ స్థలములో నేటికినీ అనుభవయోగ్యముగ నున్నదని, పరమానందంతో, ముక్త కంఠముతో



సాధక మిత్రులకు విన్నవించుకొనుచున్నాను.

ఒంగోలు మాస్టరుగారు, క్షేత్రజ్ఞుడై సర్వజనుల కొరకు పాటుబడిన ఆ యోగ క్షేత్రాన్ని పెద్దమనసుతో దానంచేయమని అడుగుదాం. పెన్నిధిని పోగొట్టుకున్న మన 'లేమి' ని విన్నవించుకొని వారి హృదయాలు కరిగేటట్లు చేయమని మన మాస్టర్లను వేడుకుందాం.

ఆ పైన మాస్టరు గారి దయ, మన అదృష్టం.

నా విజ్ఞాపనను మన్నించి సాధక మిత్రులందరు "గోల్డ్ సిల్వర్ & డైమండ్ మర్చంట్స్ ఎసోసియేషన్" ఒంగోలు, పాలక వర్గము వారికి తమదైన శైలిలో పై విషయములతో ఆ స్థలమును దానమిచ్చుటకు గాని, లేక వారిచే నిర్ణయించబడిన ధరకు విక్రయించుటకు గాని, పెద్దమనసుతో చేయమని వేడుకుందాం.

**Sriram. Srinivasarao,**
**Cell: 9666038831**
**Opposite to High school,**
**Santhanuthalapadu – 523 225**
**Prakasam District**

ఇట్లు
యస్.శ్రీనివాస్
జనరల్ సెక్రెటరీ
ఒంగోలుసత్య యోగ సాధక మండలి

"గోల్డ్ సిల్వర్ & డైమండ్ మర్చంట్స్ ఎసోసియేషన్"
గాంధీ రోడ్ , ఒంగోలు - 523001 ఆంధ్రప్రదేశ్.

పాలక వర్గమువారి అడ్రస్ లు.

1. ప్రెసిడెంట్ : శ్రీ కొల్లిపల్లి సురేష్ బాబు. సెల్ : 9849123828
2. సెక్రెటరీ : శ్రీ పెర్ల రమేష్ కుమార్ సెల్ : 9246460940
3. ట్రెజరర్ : శ్రీ బొమ్మిశెట్టి శంకర్ సెల్ : 9849115116
4. కన్‌స్ట్రక్షన్ చైర్మన్ : దాశరి నారాయణరావు సెల్: 9246460919

గమనిక: పై అభిప్రాయములను ప్రోత్సహించుటకు ప్రతి సాధకుడు "గోల్డ్ సిల్వర్ & డైమండ్ మర్చంట్స్ ఎసోసియేషన్" వారికి తమ విన్నపమును పంపించుచూ మాకు కూడా ఒక కాపీని పెట్టవలసినది.

# సంతాపము.

పిడుగురాళ్ళ యోగా స్కూల్ లో గత 9 సంవత్సరముల నుండి శ్రద్ధ తో యోగము చేసుకొనుచున్న సాధకురాలు శ్రీమతి పచ్చిపులుసు హనుమాయమ్మ గారు 3-1-2013న స్వర్గస్తురాలయినదని తెలియజేయుటకు చింతించుచున్నాను. ఈమెకు 52 సంవత్సరములు. 2005 లో యోగములో చేరిరి. అప్పటి నుండి శ్రద్ధ తో యోగము చేసుకొనెడి వారు. ఆమెకు కాన్సర్ అని నవంబరు 20 న తెలిపినది. డాక్టర్లు కాన్సరు నాల్గవ స్థాయిలో ఉన్నట్లు గుర్తించిరి. కెమో థెరపీ కూడా ఉపయోగ పడదు అనిరి. పిడుగురాళ్ళలో గతములో కాన్సరుకు యోగా ట్రీట్ మెంటు చేసినప్పుడు ఆమె కూడా ట్రీట్‌మెంటులో ఆపరేటరుగా పని చేసినారు. అందువలన మన యోగము ద్వారా నయము అవుతుంది అనే విశ్వాశముతో తనకు కూడా ట్రీట్‌మెంట్ చేయవలసినదని అడుగుట వలన ట్రీట్‌మెంట్ 6-12-12న మొదలు పెట్టితిమి. ఇలాంటి ఆపత్కాలములో కూడా ఇతర స్వస్థత విధానములను దగ్గిరకు రానీయని ధృడ విశ్వాసి. కానీ ఏరోజూ మా అబ్జర్వేషన్ లో అనుకూలత గమనించక పోయినను, మిత్ర లక్షణముతో ట్రీట్‌మెంటు కొనసాగించితిమి. ఆమె చివరి వారం రోజులే ట్రీట్‌మెంట్ కొరకు ఆశ్రమమునకు రాలేక పోయినది. మేము ఆమెకు యోగానుకూలత గల మంచి జన్మ రావలయుననియు, ప్రస్తుత శరీరమునకు బాధ కలుగకుండవలయుననియు సంకల్పము చేసి ట్రీట్‌మెంట్ ఇచ్చుట జరిగినది. ఆ సంకల్పమునకు తగినట్లుగ ఆమె సాధారణ కాన్సర్ పేషెంట్ పడు శారీరక బాధలను పెద్దగా పడలేదని అర్ధమయినది. మన ట్రీట్‌మెంట్ కనీసము ఆ విధముగ ఉపయోగ పడినందుకు, మాస్టరుగారి అనుగ్రహమును అమె పొందినదని చెప్పవచ్చును. ఆమె వియోగము సాధక మిత్రులకు అమె కుటుంబ సభ్యులకు బాధాకరముగనే ఉన్నది.

ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేయుచు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాము.

పిడుగురాళ్ళ యోగ సాధకులు



# ప్రత్యేక సాధన దివములు

## పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో మనయోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దివములు

సూర్యోదయం సమయములో ఉన్న తిధులను ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిధి, వార, నక్షత్ర, రాశీ లకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | |
|---|---|---|
| 10-3-2013 | ఆదివారం | ధనిష్ఠ నక్షత్ర నామము |
| 11-3-2013 | సోమవారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| 17-3-2013 | ఆదివారం | కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్ |
| 21-3-2013 | గురువారం | ఈక్వినాక్స్ డే - కాన్ఫరెన్స్ |
| 27-3-2013 | బుధవారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| 06-4-2013 | శనివారం | ధనిష్ఠ నక్షత్ర నామము |
| 10-4-2013 | బుధవారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| 13-4-2013 | శనివారం | కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్ |
| 25-4-2013 | గురువారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| 03-5-2013 | శుక్రవాకం | ధనిష్ఠ నక్షత్ర నామము |
| 09-5-2013 | గురువారం | అమావాశ్య - న్యూ మూన్ కోర్స్ |
| 11-5-2013 | శనివారం | కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్ |
| 25-5-2013 | శనివారం | పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్ |
| 31-5-2013 | శుక్రవారం | ధనిష్ఠ నక్షత్ర నామము |

**మాస్టరు ఎం.ఎస్. గారి మహావర నిర్వాణ దినమున జరుగు సత్యయోగ సాధక సమాశేము శ్రీ దామరాజు వెంకట హనుమంతరావు (వరంగల్) గారిచే ఈ సారి ఒంగోలులో కాక హైదరాబాదులో నిర్వహించబడును. పాల్గొను సాధకులు శ్రీ టి.యస్.శాస్త్రి (సెల్ నెం. 885238263) కు ఫోన్ చేసి వివరములు కనుగొనవలసినది.**